ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 18-04- 2024 | సంపుటి: 15 , సంచిక: 16, | నిజామాబాద్ | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

కాబోయే ప్రధాని

రాహుల్ గాంధీనే..

రాబోయే 20ఏళ్లు రాహుల్ గాంధీనే ప్రధాని : సీఎం రేవంత్ రెడ్డి

బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలంటే భయపడుతున్నప్రధాని

ఈవీఎంలపై విపక్షాలతో పాటు, ప్రజలకు నమ్మకం పోయింది

ఓటు అడిగే కనీస హక్కు ప్రధాని మోదీకి లేదు..
దక్షిణాదికి ఏమిచ్చారని ఇక్కడి ప్రజలు ఓటు వేయాలి?
దక్షిణాది రాష్ట్రాలు కూడా భారత్‌లో అంతర్భాగమే..
దక్షిణాది రాష్ట్రాలు భాజపాను ఎప్పుడో నిషేధించాయి..
10 సంవత్సరాల పాలనలో దేశాన్ని భ్రష్టు పట్టించిన మోదీ

వయనాడ్: కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ నే అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాబోయే 20 ఏళ్లు ఆయనే భారత ప్రధానిగా ఉంటారని రేవంత్ పేర్కొన్నారు. కేరళ లోని వయనాడ్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లుగా వారణాసి ఎంపీ దేశానికి ప్రధానిగా ఉన్నారని.. రాబోయే 20 ఏళ్లు వయనాడ్ ఎంపీ ప్రధానిగా ఉంటారని ఇక్కడి ప్రజలకు తాను భరోసా ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

3 నెలల్లో బీఆర్ఎస్ పునాదులు

కూలుస్తం..

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

కేసీఆర్ నిన్ను.. నీ పార్టీ 3 నెలల్లో రాజకీయంగా బొందపెడ్తం..
ఒకసారి మమ్మల్ని టచ్‌చేసి చూడు... మా పార్టీ వీర సైనికులే నీ బీఆర్ఎస్ పార్టీని పునాదులు లేకుండా చేస్తరు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజాకలం ప్రతినిధి): సంగారెడ్డిలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే మూడునెలల్లో బీఆర్ఎస్ పునాదులు కూలుస్తామని వార్నింగ్ ఇచ్చారు.నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'కేసీఆర్ నిన్ను.. నీ పార్టీ 3 నెలల్లో రాజకీయంగా బొందపెడ్తం.

తరువాయి 2వ పేజీలో...

రఘు కుల తిలకుడికి

రవి తిలక వైభవం

- ఆధునిక టెక్నాలజీతో నాలుగు నిమిషాలపాటు రామ్‌లల్లా నుదుటన మెరిసిన సూర్యకిరణాలు

- ఐఐఏ బెంగళూరు, సీబీఆర్ఐ పరిశోధకుల డిజైన్

అయోధ్య : అయోధ్యాపురిలో కొలువైన రామ్ లల్లా నుదుటన.. సూర్యుడు తన కిరణాలతో తిలకం దిద్దాడు. శ్రీరామనవమినాడు అభిజిత్‌ల గ్నంవేళ.. సరిగ్గా మిట్టమధ్యాహ్నం 12గంటల సమయానికి 5.8 సెంటీమీటర్ల నిడివిగల సూర్య కిరణం చిన్నారి రాముడి లలాట ఫలకంపై కస్తూరి తిలకమైంది!! బాల రామయ్య ఫాలభా గంపై దాదా పు 4 నిమిషాలపాటు పాలను రగలా మెరిసింది. ఈ సూర్యతిలక ఘట్టం వెనుక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రజ్ఞుల కృషి ఉన్నాయి. ఏటా ఒక ప్రత్యేకమైన రోజున సూర్యకిరణాలు నేరుగా గర్భగుడిలోని మూలవి రాట్టును తాకేలా నిర్మించిన ఆలయాలు మనదే శంలో చాలానే ఉన్నాయి. ఏపీలోని అరసవిల్లి క్షేత్రంలో ఏటా రెండుసార్లు.. ఉత్తరాయణ, దక్షిణాయన సమయాల్లో సూర్యకిరణాలు ఆ ఆలయంలో కొలువైన సూర్యనారాయణమూర్తి విగ్రహంపై పడతాయి. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మహాలక్ష్మి ఆలయంలోనూ ఏటా రెండుసార్లు అమ్మవారిపై సంధ్యాకిరణాలు ప్రస రిస్తాయి. దీన్ని 'కిరణోత్సవ్'గా వ్యవహరిస్తారు.

ఈ నేపథ్యంలో అయోధ్యలోనూ శ్రీరామనవమి నాడు రాముడి నుదుటిపై సూర్యకిరణాలు పడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మందిర నిర్మాణాన్ని తలపెట్టినప్పుడే నిర్ణయించారు. ఇందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయాన్ని తీసుకోవాలని భావించారు. ఇందుకోసం విద్యుత్తు వాడకూడదని కూడా నిశ్చయించి మూడేళ్ల క్రితం ఆ బాధ్యతను బెంగళూరులోని 'ద ఇండియన్ ఇన్‌స్టిట్యూట్

తరువాయి 2వ పేజీలో...

అలా దుష్ప్రచారం చేస్తున్నవారిని

చెప్పుతో కొడతా

- మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజాకలం ప్రతినిధి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తన మీద ఏక్ నాథ్ షిండే అంటూ ఆరోపణలు చేస్తున్న వారిపై ఆయన ఫైరయ్యారు. తాను పార్టీ మారతానని దుష్ప్రచారం చేస్తున్నవారిని చెప్పుతో కొడతానని అన్నారు. తన పుట్టుక బీఆర్ఎస్, చావు బీఆర్ఎస్ అని చాలా సార్లు చెప్పానని గుర్తుచేశారు. తనకు క్యారెక్టర్ ముఖ్యమని.. విశ్వాసం, విశ్వసనీయత అనేది తనకు ప్రధానం అని చెప్పుకొచ్చారు. పదవి కోసం పాకులాడే వ్యక్తిని తాను కాదని... 24 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో ఓకే పార్టీ అని పూటకో పార్టీ మారే రకం తాను కాదన్నారు. పదవి ఉన్నా లేకపోయినా వ్యక్తిత్వానికి ప్రాధన్యం ఇస్తానని తెలిపారు. వ్యక్తిత్వాన్ని చంపుకుని పదవి కోసం గడ్డి తినే వ్యక్తిని తాను కాదన్నారు. ఇదే విషయాన్ని తాను చాలా సార్లు చెప్పానని హరీశ్ రావు వెల్లడించారు. ఇన్ని సార్లు చెప్పాక కూడా ఎవరైనా హరీశ్ రావు ఏక్ నాథ్ షిండేగా మారుతాడంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలన్న ఆలోచన తమకు లేదన్నారు హరీష్ రావు. కాంగ్రెస్ సర్కార్ ఐదేళ్లు ఉండాలని కోరుకుంటున్నానని.. సీఎం రేవంత్ అన్ని హామీలు నెరవేర్చి తమకంటే ఎక్కువ పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు.

నేను హోంమంత్రినైతే

జగదీష్ రెడ్డిని లోపలేస్తా..

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజాకలం ప్రతినిధి): మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాష్ట్ర హోంమంత్రినైతే బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అరెస్ట్ చేయిస్తానన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం దోచుకున్న దాన్నంతా కక్కించి జైల్లో పెట్టిస్తామని అన్నారు. వచ్చే సంవత్సరం కవిత జైల్లోనే బతుకమ్మ ఆడుతుందని చెప్పారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశంలో భాగంగా నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. నకిరేకల్ నియోజకవర్గం తాను పుట్టిన గడ్డ అని అన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నకిరేకల్, మునుగోడు తనకు రెండు కళ్ళు లాంటివని చెప్పుకొచ్చారు. సూర్యపేటపై తాను గట్టిగా ఫోకస్ పెడితే జగదీశ్ రెడ్డి ఓడిపోయేవాడని ఏద్దేవా చేశారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందన్నారు రాజగోపాల్ రెడ్డి. కులం,మతం పేరుతో వచ్చే వాళ్ళని నమ్మవద్దన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని చెప్పుకొచ్చారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల త్యాగాలు చేశారని తెలిపారు. 20 ఏళ్ల నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తుండని అతని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

మంత్రి ప్రభాకర్‌ను విమర్శించడం సిగ్గుచేటు

2లో

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టేది..!?

కమిషనర్ ఆదేశాలు బేఖాతరు - కిందిస్థాయి సిబ్బంది చేతి వాటం
నోటీసు ఇచ్చిన నో ప్రాబ్లమ్ - దర్జాగా పనులు కొనసాగింపు

జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లను కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడంటం లేదు.ప్రభుత్వం అనుమతి లేకుంటే అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని సూచించినా అధికారులు మాత్రం నిద్రమత్తు వదలడం లేదు. మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలపై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి.. కార్యాలయాల కుర్చీలకే పరిమితం అవుతున్నారు. కిందిస్థాయి మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు అక్రమంగా నిర్మిస్తున్న గృహ యాజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమ కట్టడాల గురించి సమాచారం ఇవ్వడం లేదని తెలుస్తోంది. కాలనీ వాసులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఫిర్యాదు చేసినా నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమార్కులకు కొమ్ము కాస్తూ మున్సిపల్ కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ విధులను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పార్కింగ్ లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు, కాసులకు కక్కుర్తి పడి మున్సిపల్ సిబ్బంది చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కార్యాలయాల నుంచి బయటకు వచ్చి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరఢా ఝుళిపించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే..

మొదటి పేజీ తరువాయి...

ఎలక్టోరల్ బాండ్స్ పారదర్శకత కోసమే తెచ్చామని మోదీ చెబుతున్నారని, అదే నిజమైతే ఈ వ్యవస్థను సుప్రీంకోర్టు ఎందుకు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిందని ప్రశ్నించారు. పారదర్శకత ఉంటే ఎలక్టోరల్ బాండ్స్ కొన్న వారిని, ముఖ్యంగా భాజపాకి డబ్బులు ఇచ్చిన వారి పేర్లను ఎందుకు బయటపెట్టడం లేదని నిలదీశారు. బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలంటే ప్రధాని నరేంద్ర మోదీ భయపడుతున్నారని, ఈవీఎంలపై విపక్షాలతోపాటు, ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా పోలింగ్‌కు బ్యాలెట్ పేపర్లు ఉపయోగిస్తుంటే.. మనదేశంలో మాత్రం ఈవీఎంలను ఉపయోగిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఓటు అడిగే కనీస హక్కు భాజపాకి గానీ, ప్రధాని మోదీకి గానీ లేదు. దక్షిణాదికి ఏమిచ్చారని ఇక్కడి ప్రజలు ఓటు వేయాలి? అబ్ కీ బార్ 400 పార్ అనే స్లోగన్ వినడానికి బాగానే ఉన్నప్పటికీ.. ఆ పార్టీకి అన్ని సీట్లు రావు. 10 సంవత్సరాల పాలనలో దేశాన్ని మోదీ భ్రష్ట పట్టించారు. దక్షిణాది రాష్ట్రాలు కూడా భారత్‌లో అంతర్భాగమే అని గ్రహించాలి. ఈ మధ్యకాలంలో మోదీ ఎందుకు దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు? గుజరాత్‌కు కేటాయించిన బుల్లెట్ రైలును దక్షిణాదికి కూడా ఇస్తామని ఇప్పుడే ఎందుకు మేనిఫెస్టోలో పెట్టారు? రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, హోం మంత్రి, రక్షణ శాఖ మంత్రి.. ఇలాంటి కీలక పదవుల్లో దక్షిణాదికి చెందిన వారిని ఎంపిక చేశారా? దక్షిణాది రాష్ట్రాలు భాజపాను ఎప్పుడో నిషేధించాయి" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

3 నెలల్లో బీఆర్ఎస్ పునాదులు కూలుస్తం..

మొదటి పేజీ తరువాయి...

ఒకసారి మమ్మల్ని టచ్ చేసి చూడు. మా పార్టీ వీర సైనికులే నీ బీఆర్ఎస్ పార్టీని పునాదులు లేకుండా చేస్తరు. గుర్తుపెట్టుకో బిడ్డా. గత కొద్దిరోజులుగా నీ కొడుకు కేటీఆర్ ఇలాంటి మాటలే మాట్లాడుతుంటే బచ్చాగాడు.. రాజకీయాలు తెలీయవు పోనీలే అని ఊరుకుంటున్నం. ఇప్పుడు నువ్వు కూడా కాంగ్రెస్?ప్రభుత్వాన్ని కూల్చేస్తానని మాట్లాడడం నీ మూర?త్వానికి అర్థం పడుతోంది. ఓ పాస్?పార్ట్ దొంగవు నువ్వు సీఎం కాగా లేనిది.. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి.. రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదిగి.. కష్టపడి సీఎం పదవి చేపట్టిన రేవంత్?రెడ్డికి నీకు పోలీకా. దేశంలోనే దరిద్రమైన పాలన అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.. రేవంత్ రెడ్డి ముఖం చూడలేక కేసీఆర్ అసెంబ్లీకి రాలేదు. మేము గేట్లు తెరిస్తే.. 4నలుగురు తప్ప బీఆర్ఎస్ లో ఎవరూ మిగలరు. మెదక్ లో వెయ్యి కోట్లు ఖర్చు చేసినా కూడా మీరు గెల్వరు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 15 ఎంపీ సీట్లు గెలుస్తది' అని మంత్రి ధీమావ్యక్తంచేశారు.

పాపాలకు ప్రాయశ్చితం చేసుకో

'కేసీఆర్.. నీ కుటుంబాన్ని చూసే జాలేస్తుంది. కవిత అవినీతి అక్రమాలతో తీహార్ జైలులో ఉన్నరు. ఆమె రెండేండ్ల దాకా బయటకు రాదు. బిడ్డ చేసిన పనికి క్షమాపణలు చెప్పి పాపాలకు ప్రాయశ్చితం చేసుకో. ఫోన్?ట్యాపింగ్?కేసులో కేసీఆర్, కేటీఆర్ జైలుకు పోతరు. రావులు అందరూ జైలుకు వెళ్తే చర్లపల్లి జైల్ సరిపోదు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వ్యవహారంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జైలుకు వెళ్తారు.. ఎన్టీఆర్ కు చంద్రబాబు వెన్ను పోటు పొడిచిన వ్యవహారంలో కేసీఆర్ కూడాఉన్నరు'అని కోమటిరెడ్డి అన్నారు.

శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల ఓంకారేశ్వర స్వామి ఆలయం ఆవరణలో జరిగిన సీతారాముల కళ్యాణం రామాంజన భజన మండలి వారు నిర్వహించిన సీతారాముల కళ్యాణము వీరాంజనేయ భజన మండలి వారు నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ పాల్గొన్నారు. భజన మండలి నిర్వాహకులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాములోరి కళ్యాణం చదివాంతరం ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అదేవిధంగా తుక్కుగూడ మున్సిపాలిటీ ఒకటో వార్డులోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణం ఉత్సవ కార్యక్రమాలలో చైర్మన్ స్థానిక కౌన్సిలర్ బోదయాతి రెడ్డి, రావిరాల మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అదేవిధంగా తుక్కుగూడ మున్సిపాలిటీలోని ఆరో వార్డులో నిర్వహించిన సీతారాముల కళ్యాణం ఉత్సవ మహా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ కొప్పుల పద్మ శివయ్య గౌడ్, కౌన్సిలర్ రాజమోనీ రాజు ముదిరాజు, బిజెపి ప్రధాన కార్యదర్శి గుడిదేవుని కృష్ణ గౌడ్, దొంతర ముని రాజు, కటికల ఆంజనేయులు ముదిరాజు, స్థానిక స్థానిక పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ లోకకల్యాణార్థం జరుగుతున్నటువంటి సీతారాముల కళ్యాణం లో భాగస్వామ్యం కావడం మనందరి అదృష్టమని అదేవిధంగా రాముల కళ్యాణానికి తమ వంతు సహకారాలు అందించిన ప్రతి ఒక్క దాతకు ఆ దేవుని చల్లని ఆశీర్వాదం ఉంటుందని అదేవిధంగా దేశం నలుమూలల ప్రతి పల్లెపల్లెన సీతారాముల కళ్యాణం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరారు.

రఘు కుల తిలకుడికి

రవి తిలక వైభవం



మొదటి పేజీ తరువాయి...

ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)'కు అప్పగించారు. ఐఐఏ నేతృత్వంలోని బృందం సూర్యుడి గమనం ఆధారంగా 4 అద్దాలు, 4 కటకాల సాయంతో బాలరాముడికి సూర్యతిలకం దిద్దేలా 'సూర్యతిలక్ మెకానిజమ్' పేరిట ఒక ఆప్టికల్ సిస్టమ్‌ను డిజైన్ చేసింది. ఆ డిజైన్ మేరకు.. బెంగళూరుకే చెందిన ఆప్టికా అనే సంస్థ ఒక పరికరాన్ని రూపొందించింది. సెంటర్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ అనుబంధ విభాగమైన సెంట్రల్ బిల్డింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (రూర్కీ–ఉత్తరాఖండ్)కు చెందిన బృందం దాన్ని ఆలయంలో అమర్చింది. అయితే, ప్రస్తుతానికి ఆలయ నిర్మా ణం పూర్తికానందున ఈ సిస్టమ్‌లో కొన్ని మార్పులు చేసి 4అద్దాలు, 2కటకాలను వినియోగిస్తున్నట్టు కేంద్ర శాస్త్ర, సాం కేతిక విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్ తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యాక 4 అద్దాలు, 4కటకాలను శాశ్వత స్థానాల్లో అమర్చుతామన్నారు.

19 ఏళ్లకొకసారి.. ఇంగ్లిష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి 19ఏళ్లకొకసారి శ్రీరామనవమి తేదీ దాదాపుగా ఒకటే అవుతోందని (ఉదాహరణకు 2000లో శ్రీరామనవమి ఏప్రిల్ 12న, 2019లో ఏప్రిల్ 13నబీ 2001, 2020ల్లో ఏప్రిల్ 2నబీ 2002, 2021 సంవత్సరాల్లో ఏప్రిల్ 21న.. ఇలా కొన్నిసార్లు ఈ తేడా ఎక్కువ రోజులున్నా.. మెజారిటీ సందర్భాల్లో దగ్గరి తేదీలే వస్తున్నాయి.

ఆ లెక్కల ఆధారంగా ఆప్టిక్ సిస్టమ్‌ను డిజైన్ చేశామని అభ య్ కరాండికర్ తెలిపారు. ఈ ఆప్టో–మెకానిజమ్‌లో భాగం గా ఆలయ మూడో అంతస్తులో ఉండే అద్దంపై పడే సూర్యకిరణాలు..ఇత్తడి పైపులు, కటకాల గుండా ప్రసరించి, అద్దాల ద్వారా ప్రతిఫలించి రామ్‌లల్లా నుదుటన పడతాయి. కాగా, ఎల్లోరా గుహల్లోని 10వ గుహలో ధర్మచక్రముద్రలో ఉన్న బుద్ధుడి ముఖం మీదకు కాంతి ప్రసరించేలా 7వ శతాబ్దంలో ఏర్పాటు చేశారు. తర్వాత, చాలా ఆలయాల్లో ఈ తరహాలో గుడి గోపురాలను నిర్మించారు.

తిమ్మాపూర్ లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దంపతులు

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తన స్వగ్రామం అయినా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి దంపతులు స్వామి వారి కల్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వైభవంగా వేడుక నిర్వహించి. కిషన్ రెడ్డి దంపతులకు ఆశీర్వచనం ఇచ్చారు. శాలువా కప్పి సత్కరించి శ్రీరాముడి చిత్రపటం బహూకరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాష్ట్ర ప్రజలకు అందరికీ అంతా మంచి జరగాలని ప్రజలకు మరింతగా సేవ చేసే అవకాశం కలగాలని కోరారు. రానున్న రోజుల్లో దేశ ప్రజలకు అంత మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఎంపీపీ మంద పాండు జ్యోతి, అధికార ప్రతినిధి గంగాపురం వెంకటరెడ్డి, రాజేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, బిజెపి బిజెవైఎం నాయకులు, కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రభాకర్‌ను విమర్శించడం సిగ్గుచేటు

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట : మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బీజేపీ నాయకులు విమర్శించడం సిగ్గుచేటని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్టలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి రాజకీయాల నుంచి తెలంగాణ కోసం పార్లమెంట్‌లో పోరాడిన బీసీ నాయకుడు పొన్నం ప్రభాకర్ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో సేవలు అందిస్తున్న మంత్రిని విమర్శించడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతీ గ్రామంలో అందరికీ ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాల్లో కులగణనకు ఆమోదం తెలిపిందన్నారు. ఐదు గ్యారెంటీలు, 25 న్యాయాలతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించి అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. జన్‌ధన్ ఖాతాల్లో ప్రతీ ఒక్కరి అకౌంట్లలో రూ.15 లక్షలు జమ చేస్తామని మోసం చేసిన బీజేపీ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి ఆదానీ, అంబానీలకు ఊడిగం చేస్తోందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి యువతను మోసం చేసిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణిభరత్‌గౌడ్, ముక్కెర మల్లేశ్‌యాదవ్, పటణ అధ్యక్షుడు భిక్షపతిగౌడ్, హేమేందర్‌గౌడ్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరామనవమి సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘం

మధిర ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

మధిర ఏప్రిల్ 17(ప్రజా కలం ప్రతినిధి) శ్రీరామ నవమి సందర్భంగా మధిర సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎండాకాలం సందర్భంగా ఎండ వేడిమిని తట్టుకునేందుకు భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల తిరుపతిరావు, వేముల ఆంజనేయులు, కపిల వాయి జగన్మోహన్రావు, వెచ్చా శ్రీనివాసరావు, యార్లగడ్డ నరసింహారావు, కేతేపల్లి రాజశేఖర్, డోకుపర్తి సత్యంబాబు, కొల్లా రామకృష్ణ, యార్లగడ్డ రమేష్, కాజా చక్రధరరావు, ఊటుకూరు రవికుమార్, కటకం నరసింహారావు, చలువాది పెద్ద కృష్ణమూర్తి, శీలం సత్య వరప్రసాద్ ,పల్ల పోతు ప్రసాదరావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టిసి రిటైర్ తదితరులు పాల్గొన్నారు

టీచర్స్ కాలనీ నందు ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

మధిర ఏప్రిల్ 17(ప్రజా కలం ప్రతినిధి) మధిర స్థానిక టీచర్స్ కాలనీ సుందరయ్య నగర్ నందు శ్రీరామ నవమి ఉత్సవాలు మొదటిసారి టీచర్స్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . శ్రీ రామ నవమి అనేది ప్రధానంగా రాముడి జన్మదినాన్ని మరియు సీతారాముల కళ్యాణం జరుపుకునే పండుగ .14 ఏళ్ల అరణ్యవాసం చేసి పట్టాభిషిక్తుడైన రోజు ఇదేనని, నవమి తిథిగా ఈరోజే సీతారాముల కళ్యాణం జరిగిందని నమ్ముతారు. దేవుడిగా కాకుండా మానవ అవతారంలో మనుషులు పడే కష్టాలన్నీ అనుభవించాడని, మానవుడు ఎలా జీవించాలో చూపించాడని, దుష్ట సంహారం చేసి ధర్మాన్ని రక్షించాడని, ధర్మం, కరుణలకు ప్రతీక గా నిలిచాడని, ఒక వ్యక్తి ఎలా జీవించాలి, మాటకు ఎలా కట్టుబడి ఉండాలి, తల్లిదండ్రులకు ఎటువంటి గౌరవం ఇవ్వాలి అనేవి శ్రీరాముడిని చూసి నేర్చుకోవాలని పెద్దలు చెబుతుంటారు. అందుకే శ్రీరాముడిని సకల గుణాభిరాముడు అంటారు. "అందరి బంధువు గా విలసిల్లిన శ్రీరాముని ప్రత్యేక శుభ సందర్భంగా మనమంతా జాతి, మత, కుల, వర్ణ, వర్గ, ప్రాంత భేదాలు విడనాడి, సమైక్య జీవనం, శాంతియుత జీవనం గడపాలని, అదే శ్రీరామ తత్వం అంటారు .ఈ యొక్క కార్యక్రమానికి విగ్రహ దాతలు పోతినేని మురళీకృష్ణ మరియు రమాదేవి దంపతులు. స్వామి వారి కళ్యాణానికి పీఠలపై కూర్చున్న దంపతులు వై కృష్ణారావు దంపతులు, జి శ్రీనివాస చారి దంపతులు ,టి రమేష్ దంపతులు, జై శ్రీనివాస్ శర్మ దంపతులు ,వి శివారెడ్డి దంపతులు ,బి ప్రభాకర్ రావు దంపతులు ,బీ కాలేశ్వర రావు దంపతులు. స్వామివారి కల్యాణం అనంతరం పీటలపై కూర్చున్న దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

మదర్ థెరిస్సా సేవా సదనము

మధిర ఏప్రిల్ 17(ప్రజా కలం ప్రతినిధి) మధిర మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం లో అన్నదానము కురివెళ్ల లక్ష్మి వాసుదేవరావు వంశీ గీత ప్రశాంతి గార్ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ అన్నదాన కార్యక్రమంలో వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు కురివెళ్ల వెంకట పురుషోత్తం రావు కృష్ణ, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు సూరి మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుంట్ల నరసింహమూర్తి, చలివాది రంగారావు మరియు వేములపల్లి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. కురివెళ్ల లక్ష్మీ వాసుదేవరావు గీత ప్రశాంతి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు, మీరు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో కలిసిమెలిసి జీవించాలని మానసిక దివ్యాంగుల పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము.పురివెళ్ల వెంకట పురుషోత్తం రావు కృష్ణ మీ పిల్లల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసేందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యంగుల పునరావాస కేంద్రం, మధిర

వైభవంగా సీతారాముల కళ్యాణం

మెట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మెట్ పల్లి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవంను పురోహితులు మారుతి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారం రాంబాబు సంతోషిని పూజా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వివిధ అనుబంధ సంఘాల కార్యవర్గం పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

మధుయాష్కి గౌడ్‌ను పరామర్శించిన కోరుట్ల కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి,(కోరుట్ల)ఏప్రిల్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ మాతృ మూర్తి అనారోగ్యబారిన పడి సోమవారం హైద్రాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, దీంతో హయత్ నగర్ లో వారి నివాసంలో మధు యాష్కీ గౌడ్ ని కోరుట్ల నియోజకవర్గ నాయకులు పరామర్శించి, వారి మాతృమూర్తి చిత్ర పటానికి పువ్వులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అక్బర్, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు సోగ్రాబీ, మైనారిటీ పట్టణ అధ్యక్షులు రేజియొద్దీన్ ఫైశాల్, జాక్రియా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

రుద్రంగి, ఏప్రిల్ 17, (ప్రజాకలం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవం హనుమాన్ దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు. పూజలనంతరం శ్రీసీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం ఫాటించి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ చేశారు. అలాగే నిర్వాహకులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.

కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

శ్రీరామనవమి సందర్భముగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ తిలకించారు. ఈ సందర్భముగా ఆయన ప్రత్యేక పూజలు చేసారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం ఉత్సవం

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 18(ప్రజా కలం ప్రతినిధి) ఇబ్రహింపట్నం లో శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సమితి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి మరియు టీజేఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్ , రెబ్బటి మల్లయ్య యాదవ్ , కంతి రమేశ్ , ఏశాల గంగారెడ్డి , నంద గోపాల్ , లక్ష్మి నర్సయ్య , రాజేందర్, దాసరి రాములు, తదితరులు....

వైభవపేతంగా సీతారాముల కళ్యాణం



రాయికల్,ఏప్రిల్ 17(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతా రామ లక్ష్మణ ఆంజనేయ ఉత్సవ మూర్తులను మేళా తాళాలు నడుమ,భక్తుల భగవాన్ నామస్మరణ మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం ను వేద పండితులు చెరుకు శివ శంకర శర్మ, కృష్ణ ప్రసాద్ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. కళ్యాణానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓడిబియ్యాన్ని సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, దీక్ష స్వాములు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. కమనీయం..
శ్రీ సీతారాముల కళ్యాణం

రాయికల్,ఏప్రిల్ 17(ప్రజాకలం ప్రతినిధి) : రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రామాలయంలో శ్రీ సీతారా ముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది.శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయం నుండి శ్రీరాముని ఉత్సవ మూర్తిని ఊరేగింపు తీసుకువచ్చి,సీతమ్మను ఆలయ వద్ద నుండి మేళా తాళాలు నడుమ,భక్తుల భగవాన్ నామస్మరణ మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం ను వేద పండితులు చెరుకు రాజేశ్వర శర్మ, హరి శంకర్ శర్మ లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళ్యాణానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓడి బియ్యాన్ని సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు.కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండప



వేదిక నిమిత్తం నీదురు మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎంపీ ఎన్నికల అనంతరం కళ్యాణ వేదిక నిర్మాణం కోసం 20 లక్షలు నిధులు కేటాయిస్తా నని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నాయకులు జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. అలాగే ఇట్టి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి హాజరై, ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు,ప్రధాన కార్యదర్శి చల్ల రాజేందర్, ఉపాధ్యక్షులు బోయిని నరేందర్,కోల శంకర్,కోశాధికారి అయిండ్లెని గంగారెడ్డి, ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ సర్పంచ్ వాసరి

రవి,మాజీ ఉప సర్పంచ్లు హరీష్ రావు,లింగారెడ్డి,స్థానిక నాయకులు రాంపతి రావు,సత్యం గౌడ్,మోహన్ రెడ్డి, సుధీర్ రెడ్డి,మల్లారెడ్డి,కిరణ్ కుమార్, ఏనుగంటి రవి,కృష్ణారెడ్డి, లింబయ్య, శ్రీనివాసరావు,లక్ష్మీపతి,రాములు,రాజేశ్వరరావు, భూమేష్ రమేష్,గంగారెడ్డి,తిరుపతి, గంగాధర్,రాజు, కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో ఘనంగా
శ్రీ సీతారాముల కళ్యాణం

ఎండపల్లి : ఏప్రిల్ 17 (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు హనుమాన్ దీక్ష స్వాములు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అలాగే రాజారాంపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో హనుమాన్ దీక్ష స్వాములు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కొత్తపేట గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం జి రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే పాత గూడూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష

స్వాములు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గొడిసెలపేట గ్రామంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు హనుమాన్ దీక్ష స్వాములు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మారేడపల్లిలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు చర్లపల్లి లో హనుమాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే గుల్లకోట హనుమాన్ ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు మూడుగంటి లక్ష్మి (పద్మ) రమణారెడ్డి రిటైర్ మెంట్ ఆర్మీ తన సొంత ఖర్చులతో సీతారాములు లక్ష్మణ హనుమాన్ విగ్రహాలను సొంత ఖర్చులతో తీసుకువచ్చి ప్రతిష్ట మరియు శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు అలాగే తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూదుగంటి భాస్కర్ రెడ్డి హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రమణీయం శ్రీ కోదండ రాముని కళ్యాణం

ఘనంగా సీతారామ కళ్యాణం - పలుచోట్ల అన్నదానం, వడపప్పు,పానకం పంపిణీ

పెద్దపల్లి,ఏప్రిల్ 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కళ్యాణం జరిపారు.ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు,ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం తోపాటు నియోజకవర్గంలోని పలు మండలాల్లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు అశేష భక్తులు తరలిరావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పెద్దపల్లి పట్టణం శాంతినగర్ శ్రీ కోదండ రామాలయం,శ్రీరామ్ నగర్ శ్రీ తారామ చంద్రస్వామి ఆలయం,మండలంలోని అప్పన్నపేట,నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలంలోని సుల్తానాబాద్ పెరిగిద్ద హనుమండ్ల స్వామి ఆలయం,ఐతరాజుపల్లి, బొంతకుంటపల్లి గ్రామాల్లోని దేవాలయాల్లో,ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో,కాల్వశ్రీ రాంపూర్ మండల కేంద్రంతొపాటు మొట్లపల్లి గ్రామం శ్రీ లక్ష్మీ గణపతి,సీతారామ,సుబ్రమన్యేశ్వర దేవాలయంలో,ఓదెల మండల పోత్కపల్లి వేణుగోపాల స్వామి ఆలయంలో,గుంపుల రామభద్ర ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే



చింతకుంట విజయ రమణారావు పాల్గొని సీతాసమేతుడైన శ్రీరామచంద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులకు వడపప్పు,పానకం పంపిణీ చేశారు.కళ్యాణ మనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ప్రజలు,రైతులు ఆర్థికం,పాడి పంటలతో సుఖ,సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని,శ్రీరామచంద్రున్ని దయతో నియొజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలి వేడుకున్నారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

కన్నుల విందుగా రాములోరి కళ్యాణం

రాయికల్,ఏప్రిల్ 17(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని నూతన ఉత్సవ విగ్రహాల ఎదుర్కోలు గ్రామంలోని పాటు మీది హనుమాన్ టెంపుల్ నుండి మహిళలు మంగళ హారతులతో కచేరి వద్దనున్న హనుమాన్ ఆలయంలో శ్రీరాముడు సీతమ్మల విగ్రహాల ఎదురుకోలు కార్యక్రమం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు పురోహితులు అంగడి మఠం భువనేశ్వర్ గురులింగమఠం వినయ్,విక్రమ్ వేదమంత్రాలతో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించగా గ్రామస్తులందరూ వీక్షించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, ఫాక్స్ చైర్మన్ రాజలింగం, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య,మాజీ సర్పంచ్ బాలే శోభారాణి,మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్ నామని లక్ష్మీ నర్సయ్య,విగ్రహల దాతలు అనుమల్ల మహేష్,అనుమల్ల ప్రవీణ్,యాదవనేని రాజలింగం తలంబ్రాలు,పుస్తె మట్టలు మంగళసూత్రం మంగళ వాయిద్యాలు మోర వెంకటేశం వెండి సామాగ్రి పూస్తే మట్టెలు,ఎంబారి వెంకట్ రెడ్డి తలంబ్రాలు పుస్తె మట్టెలు,వినయ్ కుమార్ పవిత్ర దేవత వస్త్రాలు,గ్రామంలోని యువత కచేరీ వద్ద హనుమాన్ టెంపుల్ ఉత్సవ కమిటీ గోడ్డండ్ల శ్రీనివాస్,సిరిపురం శ్రీహరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు మహిళలు పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణం

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో మరియు వెల్గొండ రామాలయంలో బుధవారం రోజున శ్రీ సీతా రాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది.హనుమాన్ దీక్షా పరుల ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు కల్పించి కళ్యాణ ఏర్పాట్లు ఘనంగా చేశారు. స్వామి వారి ప్రసాదంగా భక్తులకు అన్నదానం కూడా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రోచ్ఛారణలతో పలు ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతా రాముల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం జరిపారు. పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, హనుమాన్ దీక్షా పరులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బుగ్గారం గ్రామానికి చెందిన ఎలగందుల శ్రీకాంత్ – స్వాతి అనే భక్తులు బహుకరించిన "శ్రీసీతా రామ – లక్ష్మణ ఆంజనేయ" ఉత్సవ విగ్రహాలతో కళ్యాణ ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల ప్రముఖులు దాతలను అభినందించారు.

నరాల నొప్పితో బాధపడుతు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సత్తవ్వ

ఎండపల్లి : ఏప్రిల్ 17 (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామంలో బండారి సత్తవ్వ భర్త మల్లేష్ వయస్సు 40 సంవత్సరాలు కులం మున్నూరు కాపు అను ఆమె గత సంవత్సర కాలంగా నరాల నొప్పితో బాధపడుతు జీవితంపై విరక్తి చెంది నిన్న తేదీ 16. 04. 2024 రోజున రాత్రి అందరు భోజనం చేసి పడుకున్న తర్వాత తన ఇంటి దగ్గర లో ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుని చని పోయిందని మృతురాలి భర్త మల్లేష్ తండ్రి లక్ష్మయ్య కిషన్ రావు పేట అను అతడు ఈరోజు తేదీ 17. 04. 2024 రోజున దరఖాస్తు ఇవ్వగా మృతురాలు భర్త మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమా సాగర్ తెలిపారు

జూనియర్ కళాశాలల దరఖాస్తుల ఆహ్వానం - జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్

పెద్దపల్లి,ఏప్రిల్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) 2024-25 సంవత్సరానికి రెప్యూటెడ్-కార్పొరేట్ జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఏప్రిల్ 27 లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరమునకు కార్పొరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,దివ్యాంగులు,ఈబీసీ విద్యార్థిని,విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను,పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన,విద్యా బోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి,కాంపిటెటివ్ పరీక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తిర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు.ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈ-పాస్ వెబ్ సైట్ (https://telanganaepass.cgg.gov.in) ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి,పాస్ వర్డ్ తో లాగిన్ అయి ఏప్రిల్ 27 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,సదరు కళాశాలలు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ దృవీకరిణ పత్రం,భవనము,హాస్టల్ వసతి వివరాలు,క్లాసు రూమ్స్,డార్మిటరీ వివరాలు,అకాడమిక్ రికార్డు,ఇంటర్మీడియట్ రిజల్ట్ లో కళాశాల ఉత్తిర్ణతా 90 శాతం,మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తిర్ణతా కలిగి ఉండాలి,ఐ.ఐ.టి, జె.ఇ.ఇ, ఎ.ఇ.ఇ.ఇ, యం సెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు,ఫ్యాకల్టి వివరాలు సీనియారిటి వివరాలు,కళాశాల యొక్క ల్యాబ్,లైబ్రరీ వివరాలను జతచేసి ఏప్రిల్ 29 సాయంత్రం 5 గంటల లోగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు,ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద మూడు వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

గల్ఫ్ బాధితుల కొరకు ఎల్లప్పుడు పోరాడుతూనే ఉంటా..

- టీపీసీసీ కత్తర్ కన్వీనర్ కాజా నిజాముద్దీన్

మెట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :: గల్ఫ్ బాధితుల కొరకు ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటానని టీపీసీసీ కత్తర్ కన్వీనర్ ఖాజా నిజాముద్దీన్ అన్నారు మంగళవారం రోజు గాంధీ భవన్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనల మేరకు టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డాక్టర్ బి ఎం వినోద్ కుమార్ కాజా నిజాముద్దీన్ టిపిసిసి కతర్ శాఖ కన్వీనర్ గా నియమించగా బుధవారం రోజు ఖాజా నిజాముద్దీన్ ఆత్మీయ మిత్ర బృందం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కాజా నిజాముద్దీన్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ఎవరికి ఏ బాధ కలిగిన గల్ఫ్ లో నివసించే ప్రతి ఒక్కరి కొరకు సాధ్యమైనంత మటుకు పోరాడుతానని ప్రతి ఒక్క విషయంలో తోడుంటానని అన్నారు ఈ సందర్భంగా ఆత్మీయ మిత్రు బృందం తదితరులు హర్షించారు

ఘనంగా శ్రీసీతారాములు విగ్రహప్రాణప్రతిష్ఠాన..

- ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి వేలదిగా తరలిన భక్తులు

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17 (ప్రజా కలం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం , ఏప్రిల్ 17 , ఇబ్రహీంపట్నం మండలంలోని ఏర్దండి గ్రామంలో గ్రామస్తులు మరియు దాతల సహకారంతో నిర్మించిన శ్రీ రామాలయంలో బుధవారం నాడు శ్రీ సీతారాముల విగ్రహ మూర్తులు కొలువ తీరాయి. మూడు రోజులు కొనసాగుతున్న ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు ఉదయాన్నే యంత్ర ప్రతిష్టాపన , విగ్రహ ప్రతిష్టాపన చేసి , ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేశారు. ఆలయంలో హోమం నిర్వహించారు. అనంతరం అష్టబలులు నిర్వహించారు. ఆలయం ముందు ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందే గోదావరీ జలాలచే ధ్వజ స్తంభాన్ని శుద్ధి చేశారు.

కమనీయం సీతారాముల కళ్యాణం:

రామాలయంలో నూతనంగా కొలువు తీరిన శ్రీ సీతారాముల వారికి గ్రామస్తులు , ఆలయ కమిటీ సభ్యులు , హనుమాన్ దీక్ష వరులు శ్రీ సీతారామచంద్ర కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కల్యాణానికి గ్రామంలోని మహిళలంతా వేలాదిగా తరలివచ్చారు.కళ్యాణం అనంతరం స్వామివారికి అక్షింతలు సమర్పించి , తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాల్గొన్న ప్రముఖులు :శ్రీ సీతారాముల వారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు టిపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావ్ , కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగరావు ,, ప్రముఖ గాయకులు పి ఎల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఔషద విక్రేత సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఐత బుచ్చిబాబు

- నియమిత పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్

- నాపై అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయను ఐత బుచ్చిబాబు

A. BUCHIBABU

ఏప్రిల్ 17 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్) వరంగల్ జిల్లా శివనగర్ ప్రాంతానికి చెందిన ఐత బుచ్చిబాబుని ఔషాద విక్రేత ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఐత బుచ్చిబాబు మాట్లాడుతూ, నేను డ్రగ్గిస్ట్ సంస్థకి చేసిన సేవలని గుర్తించి అధిష్టాన అధ్యక్షులు నాలోని ప్రతిమని గుర్తించి ప్రధాన కార్యదర్శి భాధ్యతలు అప్పజేపినందు గర్వంగా ఉందని అందువల్ల నాకు మరింత భాధ్యత పెరిగిందని రానున్న రోజులలో సంక్షేమ సంఘ సభ్యుల అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని నాపై వారు పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయనని అహర్నిశలు కృషి చేస్తానని ఈ యొక్క ఎన్నికకి కృషి చేసిన అధిష్టానానికి అధిసభ్యులకి కృతజ్ఞలు తెలిపారు.

ఆస్తికోసం తమ్ముడి పై హత్యాయత్నం

రాయికల్,ఏప్రిల్ 17(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన అన్నదమ్ములు అరికుప్పల అంజయ్య(50) మరియు గంగాధర్(44) లకు గత కొంతకాలంగా ఇండ్ల పంపకాల విషయంలో తగాదాలు నడుస్తున్నవి. అయితే ఈనెల 16న సాయంత్రం సుమారు 6 గంటలకు అన్న అయిన అంజయ్య తన తమ్ముడిని చంపాలనే ఉద్దేశ్యంతో కమ్మ కత్తితో గంగాధర్ మీద దాడి చేయగా అతని చేతికి మరియు పొట్టకు రక్త గాయాలు అయినాయి. గంగాధర్ కూతురు రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంజయ్య మీద హత్యాయత్నం కేసు నమోదు చేయనైనది.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

పలు ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్ - పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్

పెద్దపెల్లి,ఏప్రిల్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 4వ రోజు జిల్లాలోని పలు ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు.అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు జిల్లాలోని శ్రీకృష్ణ హాస్పిటల్,మల్లికార్జున హాస్పిటల్,తిరుమల హాస్పిటల్ లలో మార్క్ డ్రిల్ నిర్వహించి,వైద్యులకు,వైద్య సిబ్బందికి ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఫైర్ సేఫ్టీ సిస్టమ్,ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు.ముఖ్యంగా హాస్పిటలలో ఎలక్ట్రికల్ ఫైర్స్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని,అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరిస్తూ,హాస్పిటల్ గోడలపై గోడప్రతులను,స్టిక్కర్లను అంటించి పాంప్లెట్స్ వంచడం జరిగిందనీ తెలిపారు.అనంతరం మరో హాస్పిటల్ కి వెళ్తున్న సమయంలో కొలనూరు గ్రామంలో అగ్ని ప్రమాద వార్త తెలుసుకొని హుటాహుటిన బయలుదేరి ప్రమాదాన్ని నివారించడం జరిగిందని,కర్రే లక్ష్మారెడ్డి కి చెందిన గడ్డివాము అగ్నిప్రమాదానికి గురైందని,దాదాపుగా 20 వేల రూపాయలు నష్టం జరిగిందని ఫైర్ ఆఫీసర్ తెలిపారు.ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో సిఐ కృష్ణ,లీడింగ్ ఫైర్ మాన్ పి.మనోహర్,ఆపరేటర్ డ్రైవర్ పి.చంద్రయ్య,ఫైర్ మాన్ లు కే.శ్రీనివాస్,పి.నరేందర్,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి కత్తర్ కన్వీనర్ గా కాజా నిజాముద్దీన్

మెట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :: టి పి సి సి కత్తర్ కన్వీనర్ గా కాజా నిజాముద్దీన్ ను మంగళవారం హైదరాబాదులో జరిగిన గల్ఫ్ బాధితుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీవన్ రెడ్డి టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ డాక్టర్ బిఎం వినోద్ కుమార్ పట్టణానికి చెందిన కాజా నిజాముద్దీన్ ను టిపిసిసి దువా కత్తర్ కన్వీనర్ గా నియమించడం జరిగింది. నియామక పత్రాన్ని మంగళవారం కాజా నిజాముద్దీన్ కు అందించడం జరిగింది. నియామకం అయిన సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని వారి మిత్రులు ఘనంగా సన్మానం చేశారు. టిపిసిసి దువా కత్తర్ కన్వీనర్ గా ఎన్నికైన కాజా నిజాముద్దీన్ మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల కోసం ఎల్లప్పుడు పోరాడుతానని వారికి అన్ని విధాల సహకారం అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త నవీన్, పిట్ల రాంప్రసాద్, అఖిల్, మతిన్ ,నాగరాజు, రవీందర్, రాజేందర్, మహేష్, మహమ్మద్ అజరుద్దీన్, పవన్, శ్రీకాంత్, శ్రీనాథ్ , మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

అంగరంగ వైభవంగా సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

-స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన అంగోతు బిక్షపతి శారద

- భక్తులకు 20.000/-రూ "లతో పులిహోర ప్రసాదం తయారు చేయించిన డాక్టర్ భరత్

ఏప్రిల్ 17 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్దన్నపేట) వరంగల్ జిల్లా వర్దన్నపేట పట్టణ కేంద్రంలో సీతా రామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం స్థానిక పురోహితులైన గోపాలచారి, శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో మేళా తాలాల నడుమ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు అంగోతు బిక్షపతి శారద దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.ఎండాకాలం దృష్ట భక్తులకొరకు తాగునీటిని సౌకర్యం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ యొక్క కళ్యాణ మహోత్సవానికి యస్ సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్ మైక్ సెట్ నిర్వాహనకై 20.000/-రూపాయలు మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్ 25000/-డి సి సి చైర్మన్ మార్నేని రవీందర్ రావు 5116/-గడ్డం సంతోష్ కుమార్ 10.000/-రూపాయలు డాక్టర్ భరత్ భక్తులకు పులిహోర నిర్వాహనకై 20.000/-రూపాయలు విరాలంగా అందించారు. 12.47ని "లకు పూరోహితులైన గోపాల్ చారి మంగళసూత్రాన్ని శుభ ముహూర్తనా అమ్మవారి మేడలో వేశారు. ఈ యొక్క కళ్యాణ మహోత్సవానికి పట్టణ కేంద్రం లోని ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి వారి వారి జీవితాన్ని స్వార్థకం చేసుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన యస్ ఐ ప్రవీణ్ కుమార్ కి పురోహితులు శ్రవణ్ కుమార్ కంకణం కట్టి షాలువాతో సత్కరించి అక్షింతలతో ఆశీర్వధించారు.కళ్యాణం అనంతరం భక్తులకు పురోహితులు తీర్థ ప్రసాధాలను అందించారు. ఈ యొక్క కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్, జాతీయ ఖాదీ బోర్డు మాజీ చైర్మన్ ఈగ మల్లశం, బి జే పి మాజీ పట్టణ అధ్యక్షులు కొండేటి సత్యం, తుమ్మల యాకయ్య, సిలివేరు కుమారస్వామి, పట్టణ కౌన్సిలర్ సుధీర్, ఇతర కౌన్సిలర్లు మాజీ జెడ్ పి టీ సి సారంగపాణి, కౌన్సిలర్ సుజాత ఇతర ముఖ్య నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

ఏప్రిల్ 17, ప్రజాకలం కొత్తగూడ మండలం, కొత్తగూడ మండలంలోని నీలంపల్లి లో శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా సన్నాయి మేళాలు డప్పు చప్పులు బ్యాండ్ బాజాతో వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణతో కళ్యాణం నిర్వహించారు. నీలంపల్లి గ్రామ ప్రజలంతా సోదరి సోదరా భావంతో కులమతలకు అతీతంగా హైందవ సాంప్రదాయ పద్ధతిలో కళ్యాణ ఘట్టంలో చలువ పందిళ్ళు మామిడి తోరణాలు దివ్య మంగళ హారతులు ధూప దీప నైవేద్యాలతో టెంకాయలు కొట్టి పానకం తీర్థ ప్రసాదములు భక్తులు స్వీకరించారు. కళ్యాణోత్సవంకు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూర్వం నీలంపల్లి గ్రామంకి చెందిన కీ..శే. నీలోజు సోమయ్య కుమారుడు నీలోజు వెంకటేశ్వర్లు హన్మకొండ జిల్లా వంగర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మండల వైస్ ఎంపీపీ కాడబోయిన జ%శ%పయ్య, గ్రామ పెద్దలు ముసుకు మల్లయ్య, పెండ్లి మోహన్, కడుదురి కుమార్, కాగితపు సోమయ్య, కీర్తి.శే. ఆర్.యాదవ రెడ్డి కూతురు నీలం పల్లిలో హనుమాన్ గుడి కట్టించిన దాత రిటైర్డ్ ఫరెస్ట్ ఆఫీసర్ శ్రీమతి సరోజన జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన కళ్యాణ భాజాలు

ఏప్రిల్ 17,గంగారం మండ లం ప్రజాకలం : గంగారం మండలం లో గ్రామగ్రామాన సీతారాముల కళ్యాణ భాజా లు మోగాయి, రంగరంగా వైభవంగా జరిగాయి. గంగారం మండలం లోని కోమట్లగూడెమ్ కోదండ రామాలయం లో శ్రీ సీతారాముల కళ్యాణం వైభోగంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ కమిటీ ఛైర్మెన్, వైద్య కమిటీ ప్రెసిడెంట్, కోదండరామ ఆలయ కమిటీ డైరెక్టర్ పల్లె వెన్నెల సురేష్ గార్లు శ్రీ సీతారాముల వారికి లక్ష రూపాయల విలువ చేసే బంగారు సూర్యహారం బహుమతిగా అందించారు. గంగారం, బుర్కవారిగూడెం, పెద్ద ఏల్లాపురం గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి

అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు...

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రానాప్రతాప్ రెడ్డి



ఏప్రిల్ 17, నర్సంపేట ప్రజాకలం నర్సంపేట పట్టణం లోని గాంధీనగర్ లోని కాలనీ లో రామాలయం గుడి ఆవరణలో అలాగే సాయిబాబా గుడి అవరణలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అక్షింతలు వేసి దీవెనలు తీసుకున్న నియోజకవర్గ నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే కంటెస్టెంట్ కంభంపాటి పుల్లారావు, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట రూరల్ అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు,గూడూరు సందీప్, యువ మొర్చ పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, నియోజవర్గ ఐటీ%ఽ% సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి, యువ మోర్చ నియోజవర్గ నాయకులు కొంకిస విష్ణేష్ గౌడ్, ప్రతిక్ష సింగ్ మరియు నాయకులు పాల్గొన్నారు

ఘనంగా రాముల వారి కళ్యాణం

సేవమూర్థులకు సన్మానం

వైరా ఏప్రిల్ 17 (ప్రజాకలం న్యూస్) ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో మాల దాసరి హరిదాసులు కాలనీలో శ రాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా గుజ్జు పెద్ద పుల్లా దాసు, గుజ్జు చిన్న పుల్ల దాసు దాసు నిర్వహించారు. రాముల వారి కళ్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జై శ్రీరామ్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లు ప్రసాద్ ఆదేశాల మేరకు గౌరవ అధ్యక్షులు శ్రీకృష్ణ జట్టి తులసీదాస్ హాజరై రాములవారి కళ్యాణాన్ని తిలకించి గుజ్జు చిన్న పుల్లదాసు ఆ గ్రామంలో రాముల వారి గుడి కట్టించి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ, అనేక మందికి సహాయ సహకారాలు అందిస్తూన్నారు. అందుకు మల్లు ప్రసాద్ ఆదేశాల మేరకు అధ్యక్షులు శ్రీకృష్ణ తులసీదాస్ గుజ్జు పెద్ద పుల్ల దాస్ గుజ్జు చిన్న పుల్ల దాసుకి జై శ్రీరామ్ ఐక్యవేదిక ద్వారా రాముల వారి గుడి ఆవరణలో ప్రత్యేకంగా సన్మానించారు. మంచి ఎక్కడ జరిగితే అక్కడ మల్లు ప్రసాద్ అభినందిస్తుంటారు అని జెట్టి తులసి దాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కలయిక వాకర్స్ క్లబ్ మధిర వారి ఆధ్వర్యంలో

భక్తులకు మజ్జిగ పంపిణీ

మధిర ఏప్రిల్ 17(ప్రజా కలం ప్రతినిధి) శ్రీరామనవమి సందర్భంగా మధిర రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు మధిర కలయిక వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల బాల కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు వేమూరి నునీల్ కుమార్, జనరల్ సెక్రెటరీ పరంకుశం శ్రీనివాసరావు, ట్రెజరర్ కాజా శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు చంద్రకోటయ్య, అప్పన లక్ష్మీనారాయణ, నాగు బండి వంశీ, టీవీ రెడ్డి, దిరిచాల జగన్మోహనరావు, చావలి రామరాజు, కటికల సీతారామరెడ్డి, కోనాదని కుమార్, వాసంశెట్టి కోటేశ్వరరావు, చిట్యాల శేషు, డోకుపర్తి సత్యంబాబు, ఇరుకుల్ల నాగేశ్వరరావు, ఇరుకుల్ల సురేష్, కలవారి బ్రహ్మం, కన్యదార చంద్రశేఖర్, కర్లపూడి వాసు, కోన జగదీష్, మైలవరపు వీరభద్రం, నాళ్ల నారాయణ, నాళ్ల శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు,వంగూరి గోపి, మహంకాళి శ్రీనివాసరావు, చెడే రామకోటేశ్వరరావు, చంద్యాలా కోటేశ్వరరావు, గడ్డం మనకు భద్రం, కేతేపల్లి శ్రీనివాసరావు, రాయపూడి నాగభూషణం, బండి వెంకటేశ్వర్లు, బోనాల నాగేశ్వరరావు, చిన్నం శ్రీనివాసరావు, కాజా రమణ, మేడిశెట్టి కేశవరావు, అమరా నాగేశ్వరరావు, కుడుదుల వెంకన్న, నంబూరి శ్రీహరి, శీలం చెన్నారెడ్డి, తమ్మారపు శ్రీనివాసరావు, వందనపు శ్రీనివాసరావు, అబ్బూరి రాజు, చెడే కృష్ణ, చిత్తారపు రమణ, గుండెల మురళి, మామిడి చెట్టు రమేష్, పరంకుశం మధు, రంగిశెట్టి శ్రీనివాసరావు, షేక్ నాగుల్ మేర, తోలపు రాంబాబు, ఉప్పునూతల నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు

పులికొండ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి తనయుడు

వైరా ఏప్రిల్ 17 (ప్రజాకలం న్యూస్) వైరా మండలం గొల్లపూడి గ్రామం పులికొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తనయుడు తాండ్ర వినయ్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు కోసూరి గోపాలకృష్ణ ప్రధాన కార్యదర్శి దోసపాటి కళ్యాణ్ రావు బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల పరిధిలోని బోనకల్ రైతు వేదికనందు రైతు నేస్తం వీడియో కాన్ఫెరెన్స్

మధిర ఏప్రిల్ 17 (ప్రజా కలం ప్రతినిధి) కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్లపాటి విజయ నిర్మల మరియు మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు హాజరు అయ్యారు.ఈ రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్య శాస్త్రవేత్తలు, రైతులతో ముఖాముఖి చర్చలు జరిపి, రైతులకు వ్యవసాయంలో ఎదుర్కొనే పలు సమస్యలపై ఈ కార్యక్రమం ద్వారా పరిష్కార మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ పొలాల్లో సేంద్రియ కర్బన శాతాన్ని పెంపొందించుకోవడం గురించి మరియు యాసంగి వరి, మొక్కజొన్న పంటల కోత అనంతరం మిగిలిన వ్యర్థాలను నేలలో కలియదున్నడం ద్వారా నేలకు సేంద్రియ పదార్థం అందించవచ్చు అని తెలియజేసారు. పంటల అవశేషాలు కాల్చకుండా, కలియ దున్నడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చు అని వివరించారు. ఈ రైతు నేస్తం కార్యక్రమం అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి , వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత సీజన్ లో రైతులకు మట్టి నమూనా పరీక్షలపై అవగాహన కార్యక్రమం, వేసవి లోతు దుక్కులు, పచ్చిరొట్ట పంటల సాగుపై, వేసవి వడ గాలుల గురించి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మరియు రైతు భీమా, పీఎం కిసాన్ ఈ కేవైసి పెండింగ్ ఉన్న రైతులను త్వరగా పూర్తి చేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు సర్వసుద్ది సరితా బోనకల్ పల్లెల నాగయ్య చింతకాని మండల రాధ ముదిగొండ డి.ఎన్.కే శ్రీనివాసరావు మధిర కొండూరి విజయ భాస్కర్ రెడ్డి ఎర్రుపాలెం,కాసర అనిల్ కుమార్ సాంకేతిక వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన కళ్యాణ భాజాలు

ఏప్రిల్ 17,గంగారం మండ లం ప్రజాకలం : గంగారం మండలం లో గ్రామగ్రామాన సీతారాముల కళ్యాణ భాజా లు మోగాయి, రంగరంగా వైభవంగా జరిగాయి. గంగారం మండలం లోని కోమట్లగూడెమ్ కోదండ రామాలయం లో శ్రీ సీతారాముల కళ్యాణం వైభోగంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ కమిటీ ఛైర్మెన్, వైద్య కమిటీ ప్రెసిడెంట్, కోదండరామ ఆలయ కమిటీ డైరెక్టర్ పల్లె వెన్నెల సురేష్ గార్లు శ్రీ సీతారాముల వారికి లక్ష రూపాయల విలువ చేసే బంగారు సూర్యహారం బహుమతిగా అందించారు. గంగారం, బుర్కవారిగూడెం, పెద్ద ఏల్లాపురం గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి

ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

మెట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రజాకలం ప్రతినిధి):

మెట్ పల్లి పట్టణంలోని కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు దంపతులు కళ్యాణ మహోత్సవ సీతారాముల ఇరుపక్షాల పెద్దలుగా అధ్యక్షత వహించి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథి గా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని శ్రీ సీత రాముని ఆశీస్సులు పొందారు కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్య నారాయణ, ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు, ఎస్ ఆర్ ఎస్ పి ఈ ఈ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ చారి,పోచయ్య శివకుమార్ పలువురు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మెట్ పల్లి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం పురోహితులు మారుతి శర్మ ఆధ్వర్యంలో జరుపబడింది ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారం రాంబాబు సంతోషిని పూజా కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వివిధ అనుబంధ సంఘాల కార్యవర్గం పాల్గొనడం జరిగింది మరియు మహిళలు భక్తులు పాల్గొనడం జరిగింది

మెట్ పల్లి మండలం లో...

మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామం లోని రామాలయం లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తులను గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి ఎదుర్కోలు జరిపి, పుస్తె మట్టెలను ఇల్లేందుల కృష్ణమాచారి ఇవ్వగా వేద పండితుల మంత్రోచ్చరనల మధ్య కళ్యాణన్ని జరిపారు. అనంతరం అన్నధాన కార్యక్రమం చేపట్టారు. ఆత్మనగర్, కొండ్రికర్ల, రామలచక్కపెట, గ్రామాల నుండి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

వేంపెట్ గ్రామంలో...

మెట్ పల్లి మండల వేంపేట గ్రామంలో శ్రీ రామకృష్ణ సంకీర్తన మండలి ఆధ్వర్యంలో సత్యానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ హరి తీర్థ స్వామి సారధ్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆచార్య శ్రీహరి తీర్థ స్వామి శ్రీ వీరజ నంద తీర్థ స్వామి మాత పరమేశ్వరి మండల వ్యవస్థాపక అధ్యక్షులు గాజంగి బాలయ్య, డాక్టర్ రాజంగి రాజ మల్లయ్య, మారేంపల్లి శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేసే వారిని గెలిపించండి

- మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- ప్రతి ఒక్కరు కాంగ్రెస్ కు మద్దతుగా నిలుస్తున్నారు - అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి

మల్కాజిగిరి ఏప్రిల్ 17, (ప్రజా కలం ప్రతినిధి)

జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు.బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని ఆనంద్ బాగ్ లో మల్కాజిగిరి పార్టీ కార్యాలయాన్ని అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి,పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దేశంలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దిమా వ్యక్తం చేశారు.

ఇలాంటి తరుణంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిని కూడా కాంగ్రెస్ వారిని గెలిపించాలని అప్పుడే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. గత ఎన్నికల్లో మల్కాజిగిరిలో చేసిన తప్పు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేయవద్దని ఓటర్లకు సూచించారు.అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. మహేందర్ రెడ్డి ఇలాంటి వారు బిజినెస్ చేయడానికి రావడం లేదని ప్రజలకు సేవ చేసేందుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ముందు ఉంటారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అందరూ గర్వపడేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం పూర్తిగా బ్రష్టుపట్టిందని చెప్పారు.అభ్యర్థి మాట్లాడుతూ బిజెపి వారు నియోజకవర్గంలో ముందున్నామని చెప్పుకుంటున్నారని నియోజకవర్గంలో బిజెపి పెద్దగా మద్దతు లేదని పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీకే లభిస్తుందన్నారు.

హుజురాబాద్ లో లోకల్, గజ్వేల్లో లోకల్ అనే బిజెపి అభ్యర్థి మల్కాజిగిరిలో కూడా లోకల్ అని చెప్పుకోవడం అర్థం కావడంలేదని అదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. అందుబాటులో ఉండి అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి గెలిపిస్తామని ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆమె చెప్పారు.

సమావేశంలో యునైటెడ్ తమిళ్ అసోసియేషన్ వారు కాంగ్రెస్ కు పూర్తిస్థాయిలో మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు హరి వర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఉప్పల్ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ లు ప్రేమ్ కుమార్,జితేంద్రనాథ్, నాయకులు వెంకటేష్ యాదవ్,సతీష్ కుమార్, గుండా నిరంజన్,బి కే శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు జిడి సంపత్ గౌడ్,ప్రవీణ్, ఉమేష్ సింగ్,వినోద్ యాదవ్, పిట్టల శ్రీనివాస్,సంతోషి రామదాన్,నత్యమూర్తి,బాబు, సత్యనారాయణ,పిట్టల నాగరాజు, ఫారుక్ ఫరీద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీరాముని కళ్యాణం

మల్కాజిగిరి ఏప్రిల్ 14,(కలం ప్రతినిధి) మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బాలు సరస్వతి నగర్ శ్రీ ఆత్మలింగ మహాగణపతి ఆలయ కాలనీవాసులు స్థానిక ఆలయ కమిటీ వారు తదితరులు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని

ఎంతో వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాలనీలోని పలువురు దంపతులు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళ్యాణానంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వర్లు,సోమశేఖర్, కార్పొరేటర్ శ్రవణ్,చిన్న యాదవ్,సారా రాజేష్, సంకూరి సాయినాథ్,సంకూరి వేణు,బి.రామకృష్ణ, గోవింద్,అరుణ్ అంజలి,భరత్ సునీత, పరమేష్,సురేఖ,సాయి, గీతమ్మ,సాయికుమార్,భరత్, వెంకట్,కృష్ణారెడ్డి పెద్ద ఎత్తున కాలనీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి,ఏప్రిల్17, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ లల, కాలనీలో,ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ ఉత్సవ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ

మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి బుధవారం పాల్గొన్నారు.శ్రీరాముని యొక్క జీవితం సమస్త ప్రజలకు ఆదర్శమని వారి యొక్క ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు,రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాముని శోభాయాత్రలో రాగిడి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు,మాజీ కార్పొరేటర్ లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి శోభాయాత్రలో కార్పొరేటర్

మల్కాజిగిరి,ఏప్రిల్ 17,(ప్రజా కలం ప్రతినిధి)

శ్రీరామనవమి సందర్భంగా వినాయక నగర్ డివిజన్ డివిజన్ పరిధి

లో నిర్వహించిన వివిధ కళ్యాణ మండపాలలో శ్రీరాముడి కళ్యాణ కార్యక్రమంలో బుధవారం స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నట్లు తెలిపారు.సాయంత్రం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాముని శోభాయాత్ర కార్యక్రమంలో భక్తులతో కలిసి వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రవణ్,నవీన్,బిజెపి నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సీతా రాముల వారి కళ్యాణం

కూకట్ పల్లి, ఏప్రిల్ 17, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి డివిజన్ అస్ బెస్టస్ కాలనీ లోని భక్త ఆంజనేయస్వామి ఆలయం లో ప్రదాన అర్చకులు వేల్పూరి రాము ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించారు. వైబవోపేతంగా నిర్వహించిన కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకుల తొ పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వికరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ ఎం పాండు, ప్రసిడెంట్ ఈ పాండు, కమిటీ సభ్యులు వై ఎచ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, సిద్ధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి నిర్వహించిన శ్రీరాముడి కళ్యాణంలో పాల్గొన్న మైనంపల్లి



మల్కాజిగిరి,ఏప్రిల్ 17, (ప్రజా కలం ప్రతినిధి)

శ్రీరామనవమి పురస్కరించుకొని ఆనంద్ బాగ్ లోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, మౌలాలి డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ పెరుమాండ్ల వీరాంజనేయ ఆలయంలో నిర్వహించిన శ్రీరాముని కళ్యా ణ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని కళ్యాణం కమనీయంగా ప్రతి సంవత్సరం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారి దయతో రాష్ట్రము సుభిక్షంగా నువరిపాలన జరగాలని కోరుకుంటున్నట్లు ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ సతీష్ కుమార్ జీడి సంపత్ గౌడ్, గుండా నిరంజన్, సంతోష్ రామ్ దాస్ కన్నా,ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసి వెంకటరమణ చార్యులు ప్రవీణ్,మంద భాస్కర్ సలీం,తదితరులు పాల్గొన్నారు.

తొలి బుద్ధ శాసనుడు సమ్రాట్ అశోకుడు

- భీంరావు అంబేడ్కర్

ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 17

ప్రపంచంలో తొలిసారిగా బుద్ధుడి సిద్ధాంతాన్ని అమల్లో పెట్టిన బుద్ధ శాసనుడు సమ్రాట్ అశోకుడు. బుద్ధుడి నిర్వాణానంతరం ప్రియదర్శిని అశోకుడు “మూడవ సంగతి” (విశ్వ బుద్ధిస్టుల సమ్మేళనం) ఏర్పాటు చేసి అందులో అందరి అభిప్రాయాల్ని సేకరించి, జంబుద్వీపంలో బుద్ధ శాసనంకు అడుగులు వేశారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా అనేక పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, తన హయాంలోనే వైశ్విక 19 విద్యా పీఠాలను ప్రారంభించిన ఘనత విద్యావేత్త అశోకుడి దేనని బిఎస్ఐ జాతీయ అధ్యక్షులు భీంరావు యశ్వంత్ అంబేడ్కర్ ప్రశంసించారు. బుధవారం రాత్రి ముంబై దాదర్లోని చైత్యభూమి వద్ద బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) ఆధ్వర్యంలో సమ్రాట్ అశోక్ 2328వ జయంతి వేడుకల్ని ఘనంగా జరిపారు.

బిఎస్ఐ వారిచే ఇది మూడవ ఏటా నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలని, దీనిని తమ నేషనల్ అజెండాలో పొందువర్చామని తెలియజేస్తూ సూపర్ పవార్ కన్న గొప్ప “సువర్ణ కాలం నిర్మాత అశోకుడని” సామ్యవాద వరిపాలకుడని కొనియాడారు. ముంబై యూనివర్శిటీకి చెందిన ప్రొ. రాహుల్ రావు మాట్లాడుతూ అశోకుడి “సంక్షేమ రాజ్యం” తీరును చక్కగా వివరించారు. మరో బుద్ధిస్ట్ నేత శ్యాంరావు సొంకువర్ మాట్లాడుతూ అశోకుడి ఆదేశాల మేరకు సాతవాహన చక్రవర్తి డెక్కన్ భూమి (తెలుగు గడ్డ) లో బుద్ధ శాసనాన్ని అమల్లో పెట్టారని అన్నారు. ఈ ఉత్సవంలో భంతే సంఘపాల్ మహాథేరో, ఉపాసకులు ప్రవీణ్ నికాడే, ఎస్.కె బండారే, హరీష్ రావలియ, సుష్మా పవార్, రవీంద్ర గవయి తదితర్లు పాల్గొన్నారు. చివర్లో మిఠాయిలు పంచారు.

కాంగ్రెస్ పార్టీ భిక్కనూర్ గ్రామ అధ్యక్షుడిగా ఏర్పుల మహేందర్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 17 ప్రజాకలం ప్రతినిధి : మండలంలోని భిక్కనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏర్పుల మహేందర్ నియమితు లయ్యారు. ఈ

మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్మ సాయిబాబా చేతుల మీదుగా బుధవారం నియామక పత్రాన్ని మహేందర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రామ శాఖ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు అప్పజెప్పిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాయిరాం, నాగరాజు, శంకర్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను అందించిన ఎస్సై మహేష్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 17 ప్రజాకలం ప్రతినిధి : సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బుధవారం సాయంత్రం ఇద్దరు బాధితులకు అందజేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన చిలుక సత్తయ్య అలాగే పట్టణానికి చెందిన కంచర్ల సీమోన్ అనే మరో వ్యక్తి తమ మొబైల్ ఫోన్లను గత మార్చి 15, 21 తేదీలలో పోగొట్టుకున్నారన్నారు. అనంతరం వారు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా విచారణ చేసి మొబైల్ ఫోన్లను కనుగొన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వారిని పిలిపించి సదర్ మొబైల్ ఫోన్లను బాధితులకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి ఉన్నారు.

పెండింగ్ ఉపాధి బిల్లులు తక్షణమే చెల్లించాలి

- ఉపాధి నిధులు పెంచాలి, ఉపాధి పని వద్ద సౌకర్యాలు కల్పించాలి.
- వ్యవసాయం దెబ్బతిన్న వేళ వ్యవసాయ కూలీల కు ఆసరా గ నిలుస్తున్న ఉపాధి పని.
- దండగ అన్న వారే నేడు ఉపాధి డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు, ఉపాధి పని విలువేంటో తెలుస్తోంది
- కమ్యూనిస్ట్ లకు చట్టసభలలో అవకాశం ఇస్తే ఇలాంటి మరెన్నో ప్రజోపకరమైన పథకాలు రూపొందుతాయి.
-సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు

. ఎటపాక ఏప్రిల్ 17 ప్రజాకలం ప్రతినిధి: ఉపాధి హామీ నిధులు పెంచి, పని వద్ద సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు డిమాండ్ చేశారు. బుధవారం గుండాల కాలనీలో ఉపాధి హామీ పని వద్ద కూలీలతో మాట్లాడారు. ఆ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన కమ్యూనిస్టులు పదవుల కోసం ఆశపడకుండా ప్రజల కోసం కీలకమైన చట్టాల రూపకల్పన చేశారు. అందులో ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల రక్షణ చట్టం కీలకమైనవి. ఈ చట్టాల వలన ఏజెన్సీలో గిరిజనులకు పోడు భూములకు హక్కుపత్రాలు దక్కే అవకాశం లభించిందని, పేదలకు ఉపాధి హామీ పని వల్ల ఆదాయం లభిస్తుందని, ఈ నిధులకు అనుసంధానంగా పంచాయతీలు కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడానికి వీలుబడిందని అన్నారు. ఈ రోజు వ్యవసాయం లో నష్టాలు వచ్చి ఉపాధి దొరకని సమయంలో ఉపాధి పని ఆదుకుంటున్నదన్నారు. ఒకనాడు ఉపాధి పని దండగ అన్నవారే ఆ పని ద్వారా వచ్చే డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ చట్టాలు నిర్వీర్యం చేయాలని బిజెపి ప్రభుత్వం నిధులు కోత పెడుతుందని ఆరోపించారు. మరోమారు కేంద్రంలో బిజెపి వస్తే పూర్తిగా ఎత్తివేసే అవకాశం ఉందని అన్నారు.

బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని అన్నారు. అటవీ హక్కుల రక్షణ చట్టానికి కూడా సవరణలు చేస్తూ అటవీ సంపద అంతా కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఈ చట్టాలు కాపాడుకోవాలంటే అసెంబ్లీ పార్లమెంట్ కు సిపిఎం అభ్యర్థుల ను పంపాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనులు పేదలు సిపిఎం అభ్యర్థులను గెలిపించడం కోసం కృషి చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్, ఆకిశెట్టి రాము, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఇరవై అయిదు కోట్ల లిఖిత రామ నామాలతో శ్రీరామునికి అభిషేకం

రామనామమే శాశ్వతం: రామకోటి రామరాజు

గజ్వేల్:17 ఏప్రిల్ (ప్రజా కలం ప్రతినిధి)

శ్రీరామనవమిని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారి ఆధ్వర్యంలో ఇరవై అయిదు కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేక అభిషేకాలు అద్దాల మందిరం వద్ద సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు నిర్వహించారు. బజనలతో సేవించుకున్నారు. రామనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుంది. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించడానికి కొంత సమయం కేటాయించుకోవాలన్నారు.

అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శ్రీ సీతా రాముల కళ్యాణం

గజ్వేల్:17 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుదవారం శ్రీరామ నవమి సందర్భంగా ఆయన కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు

ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నిరంజన్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ జగ్గయ్య గారి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, గోలి సంతోష్, అమర నాగేంధర్, ఉప్పల రమేష్, గార్లపాటి వెంకటేశ్వర్లు, దోమకొండ యాదగిరి, సురేందర్, అర్సం శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శ్రీ సీతా రాముల కళ్యాణం

గజ్వేల్:17 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుదవారం శ్రీరామ నవమి సందర్భంగా ఆయన కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు

ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నిరంజన్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ జగ్గయ్య గారి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, గోలి సంతోష్, అమర నాగేంధర్, ఉప్పల రమేష్, గార్లపాటి వెంకటేశ్వర్లు, దోమకొండ యాదగిరి, సురేందర్, అర్సం శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

వాజేడు ఏప్రిల్ 17(ప్రజా కలం ప్రతినిధి) మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో కోదండ రామాలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద పండితులు గ్రామస్తుల ఆధ్వర్యంలోఘనంగా జరిపించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రామాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.కళ్యాణం అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీ కోదండ రాముని ఆలయ నిర్మాణం సంవత్సర కాలంలోనే పూర్తిచేసుకుని కళ్యాణ మహోత్సవం నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొల్లె సూర్యం, బచ్చు సత్యనారాయణ, ఆండ్రు శ్రీనివాస్, లింగాల వెంకటేశ్వర్లు, విలాసారపు వెంకటాద్రి, గ్రామస్తులు, శ్రీ కోదండ రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణం

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 17.

దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద

బ్రాహ్మణుల మంత్రోచ్చరణలు, బాజా బజంత్రీలతో రామచంద్రస్వామి కళ్యాణం ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి సుభాష్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకం, ఎదుర్కోళ్ళ నిర్వహించారు. సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా గురువారం పొన్నంగి సేవ, శుక్రవారం హనుమత్సేవ, శనివారం గరుడ సేవ జరుగుతుంది. ఆదివారం తెల్లవారు జామున స్వామివారి రథోత్సవం జరుగుతుంది. సోమవారం శేషహోమం, పూర్ణాహుతి, శ్రీ పుష్పయాగం, ఉద్వాసనబలులు, సప్తవర్ణ ఏకాంత సేవ, తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే దౌల్తాబద్, మహ్మద్‌షాపూర్ తదితర గ్రామాల్లో ఘనంగా శ్రీరామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించారు.

రైల్వే జనరల్ మేనేజర్ కు రాష్ట్ర నాయకుల ఫిర్యాదు

బాల్కొండ:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 17 : తెలంగాణ ఆంధ్ర మహారాష్ట్ర రైల్వే ఉద్యోగులపై బీహార్ ఉద్యోగుల దౌర్జన్యాలు ఎక్కువ అవుతున్నాయని తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు సెక్రెటరీ జనరల్ నర్సింగరావు కార్యవర్గ సభ్యులు స్వామి ఎం గంగాధర్ ఆరోపించారు. మంగళవారం రోజు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. దక్షిణ మధ్య రైల్వే నాందేడ్ డివిజన్ పరిధిలోని బోరంగాబాద్ రైల్వే హెడ్ క్వార్టర్ లో తెలంగాణ మహారాష్ట్ర ఉద్యోగులపై బీహార్ ఉద్యోగులు దుర్జనాలు ఎక్కువ అయితున్నాయని వారు వివరించారు బోరంగాబాద్ లో ధనంజయ్ సింగ్, గూడ్స్ సూపర్ వైజర్ బోరంగాబాద్, శైలేష్ సింగ్,సి.సి.ఐ జాల్నా , రాజీవ్ రాయ్,సి.సి.ఐ బోరంగాబాద్ వీరి వల్ల రైల్వే శాఖకు తీవ్ర నష్టం తెస్తున్నారు. ధనంజయ్ సింగ్ డ్యూటీలో ఉండగా పార్సల్ హమాల్ నుంచి డబ్బులు తీసుకుని బోరంగాబాద్ రైల్వే స్టేషన్‌లోని పార్శిల్ విభాగానికి సంబంధించి పార్సల్ హమాల్ (లేబర్) జాబ్ ఇప్పించడం కేసులో పోలీసులకు ఫిర్యాదు కూడా నమోదైందని పైగా రైల్వే నిబంధనల ప్రకారం 12 గంటలలోపు సరుకులపై సరుకులు తీసుకోవాలనేది నియమం ఉంది. ధనంజయ్ సింగ్ ఉద్దేశపూ ర్వకంగా వస్తువులను సమయా నికి తీసుకోకుండా కావాలనే జాప్యం చేస్తూ రైల్వే కస్టమర్లని వేధింపులకు గురిచేస్తూ 12 గంటలు గడిచినట్లయితే, ఒక్కో బండి వెనుక 150 రూపాయల జరిమానా విధించడం కూడా అవనరం. కానీ జరిమానా విధించకుండానే లక్షల రూపాయలను రికవరీ చేస్తున్నాడని వారు ఆరోపించారు.ధనంజయ్ సింగ్‌పై ఒక మహిళా ఉద్యోగి కూడా పోలీసు వారికి ఫిర్యాదును చేసినకూడ ధనంజయ్ సింగ్ పై రైల్వే శాఖ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.ధనంజయ్ సింగ్ 2010 నుండి బోరంగాబాద్ రైల్వే స్టేషన్‌లోనే (14) సంవత్సరాలు బదిలీ కాకుండా ఉన్నారని ఈయనతో పాట శైలేష్ సింగ్‌కు ,రాజీవ్ రాయ్ కలసి తెలంగాణ, మహారాష్ట్ర కింది స్థాయి ఉద్యోగుల పై కక్ష సాధింపు చర్యలు గురిచేస్తూ ఉద్యోగులను మానసికంగా వేధిస్తున్నారని వారు ఆరోపించారు.ఈ పై విషయాలపై బోరంగా బాద్ కు చెందిన భారతీయ దళిత కోబ్రా అసోసియేషన్ ద్వారా నాందేడ్ లోని డివిజనల్ రైల్వే మేనేజర్ గారికి తేది 04-07-2023 ఫిర్యాదు చేసిన కూడా వీళ్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోలేదని పైగా గతంలో కుడా నిజామాబాద్ జిల్లాలో వార్తా పత్రికలలో దీని గురించి కథనం రావడం జరిగిందని వారు ఆరోపించారు.కావున ధనంజయ్ సింగ్, గూడ్స్ సూపర్ వైజర్ బోరంగాబాద్, శైలేష్ సింగ్,సి.సి.ఐ జాల్నా , రాజీవ్ రాయ్,సి.సి.ఐ ల పై రైల్వే ఉన్నత అధికారులు శాఖ పరమైన విచారణ జరిపి పై వారిని బోరంగాబాద్ నుండి దూర ప్రాంతానికి బదిలీ చెయ్యాలని నర్సింగ్ రావు,స్వామి, యం.గంగాధర్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కి విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చెయ్యాలి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 17.

నేడు అక్బర్ పేట్ భూంపల్లి మండల కేంద్రంలో నిర్వహించే మెదక్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు అన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మేల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెఱుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు.

మృతదేహాన్ని వెలికి తీసిన ఏ ఎస్ ఐ ఉమరెడ్డి

సిద్దిపేట:17 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట పట్టణ కేంద్రంలోని రేణుక నగర్ కాలనీ ప్రక్కన ఉన్న వ్యవసాయక్షేత్రాల్లో బావిలోతు దాదాపు 10-15 గజాల నీటిలో బుడగజంగలు కులానికి చెందిన పర్వతం కనకయ్య 30 వయస్సు గల వ్యక్తి ప్రమాదవశాత్తూ కాలు జారి పడి చనిపోయారని తెలియగా , సిద్దిపేట టూ టౌన్ ఏ ఎస్ ఐ ఉమారెడ్డి యూనిఫాంలో అక్కడికి వెళ్లగా, సిద్దిపేట గజ ఈతగాళ్లు వచ్చి ఇరువై వెయ్యల రూపాయలు ఇస్తే మృతదేహాన్ని బయటకు తీస్తాము లేదంటే మాతో కాదు అని అనగా, మృతుని కుటుంబ సభ్యులు కడు పేదరికం కావడంతో వారు అంత డబ్బు మేము ఇవ్వలేము అనగా, ఏ ఎస్ ఐ ఉమారెడ్డి బావిలోకి ఒక్కరే దిగి ఒక గంట సేపు మృతదేహాన్ని వెతికి బయటకు తీయడంతో అక్కడికి వచ్చిన ప్రజలు ఏ ఎస్ ఐ ఉమ్మారెడ్డి ధైర్యసాహసాలు మెచ్చుకొని ప్రశంసించారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

గజ్వేల్ :17 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద గజ్వేల్- ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అని వాసవి క్లబ్ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని వేసవి లో ప్రజలకు అందుబాటులో చలివేద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని గజ్వేల్- ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అద్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్, ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్, కోశాధికారి వెంకటేష్, వాసవి క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ, అత్తేల్లి లక్ష్మయ్య, భద్రయ్య, గోలి సంతోష్, అయిత సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, ఉమేష్, గంగా రమేష్, దూబకుంట లచ్చల్, సిద్ధేశ్వర్, సంపత్, సిరిపురం సత్యనారాయణ, జిల్లా ప్రసాద్, కాపర్తి సంతోష్ , నేతి గౌరీ శంకర్, గంధే సంతోష్ బొచ్చు రవి, తదితరులు ఉన్నారు

భిక్కనూర్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు

- పెద్దమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు బోనాలు తీసిన మహిళలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 17 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో బుధవారం సాయంత్రం పెద్దమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు గ్రామానికి చెందిన మహిళలు బోనాలు తీశారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన బోనాలను నెత్తిపై పెట్టుకుని తమ తమ ఇళ్ల నుండి భాజా చప్పుల మధ్య డీజే పాటల సందడితో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా గ్రామ పొలిమేరలో గల పెద్దమ్మ, నల్ల పోచమ్మ ఆలయాలకు వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టూ బోనాలతో ఐదు ప్రదక్షిణ నిర్వహించారు. తర్వాత అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పాడిపంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు మంచిగా కురవాలని, గ్రామస్తులంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ ను కలిసిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

గజ్వేల్:17 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

మెదక్ లోక్ సభ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గజ్వేల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి ని వారి స్వగృహంలో బుదవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మరియు పాలక వర్గం సభ్యులను కలిసి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గజ్వేల్ లోని వివిధ ఆలయాల్లో నిర్వహించిన సీతారామ కల్యాణ కార్యక్రమాలలో పాల్గొన్న వెంకట్రామిరెడ్డి. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, మున్సిపల్ పాలక వర్గం సభ్యులు, ఆర్యవైశ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆ అలవాట్లతో.. స్పెర్మ్ డీఎన్ఏకు ముప్పు!

దిల్లీ: అనారోగ్యకరమైన జీవనశైలితోపాటు ధూమపానం, మద్యపానం, ప్రాసెస్డ్ ఆహారం, సెల్‌ఫోన్ విపరీతంగా వాడటం వంటి అలవాట్లతో స్పెర్మ్ డీఎన్ఏ దెబ్బతినే ప్రమాదం ఉందని దిల్లీలోని ఎయిమ్స్ వైద్య నిపుణులు పేర్కొన్నారు. పురుషుల్లో వీర్య నాణ్యత తక్కువగా ఉండటం వల్ల వంధ్యత్వం (సంతాన లేమి), మహిళల్లో పదేపదే గర్భ విచ్ఛిత్తి, పిల్లల్లో పుట్టుకతో లోపాలు సంభవించే అవకాశం ఉంటుందనే విషయం చాలామందికి తెలియదన్నారు. గర్భధారణ, పిండం అభివృద్ధిలో తండ్రి పాత్రను విస్మరించలేమని ఎయిమ్స్‌లోని అనాటమీ విభాగం ప్రొఫెసర్ డా.రీమా దాదా పేర్కొన్నారు. వీర్యంలో తక్కువస్థాయి యాంటీఆక్సిడెంట్స్ ఉంటాయని.. డీఎన్ఏను చక్కబెట్టే వ్యవస్థ నిష్క్రియగా ఉంటుందన్నారు. అందువల్ల ‘‘అనారోగ్య జీవనశైలి, ధూమపానం, మద్యపానం, సెల్‌ఫోన్ విపరీత వాడకం, ప్రాసెస్డ్ ఫుడ్, కేలరీలు అధికంగా ఉండే పోషకాలు లేని ఆహారం,

‘కమనీయం సీతారాముల కళ్యాణం’

- వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు....
- అశ్వ పల్లకిపై సీతారాముల విగ్రహాల ఊరేగింపు...

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ధర్మకర్తలు సిద్ధి రాంకిషన్, సిద్ధి రాజేశ్వర్, సిద్ధి శంకర్ ల కుమారులు కన్నుల పండువగా అంగరంగ వైభవంగా జరిపించారు.

ముందుగా పురోహితులు, వేద పండితులు ప్రణయ్ జ్యోషి పంతులు సీతారాముల విగ్రహాలను శాస్త్రోక్తంగా వేదమంత్రాలను ఉచ్చరిస్తూ, ఆలయ ధర్మకర్తల పరివారంతో పాటు భక్తులు రామాలయంలో పెళ్లి పీటల వద్దకు తీసుకు వచ్చారు. అనంతరం సిద్ధి చక్రధర్, సిద్ధి గంగులు, సిద్ధి శ్రీధర్ , సిద్ధి భైరవ కుమార్, దంపతులచే వేద పండితులు ప్రణయ్ జోషి పంతులు మధ్యాహ్నం 12 గంటలకు శాస్త్రోక్తంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. కళ్యాణ మహోత్సవానికి ఆలయ ధర్మ కర్తల సమస్త పరివారంతో పాటు స్థానిక మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై య్యారు. భక్తుల కోసం ఆలయ ధర్మ కర్తలు అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ధర్మకర్తల సమస్త పరివారంతో పాటు భక్తులు సీతారాములకు ఒడి బియ్యం సమర్పించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్తలు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సిద్ధి రాజేశ్వర్, సిద్ధి చక్రధర్, సిద్ధి గంగులు, సిద్ధి శ్రీధర్, సిద్ధి సూర్య ప్రకాష్, సిద్ధి భైరవ కుమార్, పుర ప్రముఖులు , తదితరులు హాజరయ్యారు. ఆలయం వద్ద స్థానిక పోలీసులు బందో బస్తు నిర్వహించారు. రాత్రి సీతారాముల విగ్రహాలను అశ్వ పల్లకి పై ఉంచి రామాలయం నుంచి ఆలయ ధర్మ కర్త ఇంటి సమీపంలోని రాజా రాజేశ్వర ఆలయం వరకు ఊరేగింపు తీశారు.

సన్ సీడ్ హాస్పిటల్స్ లో ఈ నెల 30 వరకు ఫ్రీ ఓపి

-ఉచిత వైద్య శిబిరానికి అపూర్వస్పందన.

మల్కాజిగిరి,ఏప్రిల్ 17,(ప్రజా కలం ప్రతినిధి)

కుషాయిగూడ సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని హాస్పిటల్ ప్రాంగణంలో యజమాని(సీఈవో)డాక్టర్ అన్వేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ ఉత్తమ హాస్పిటల్ నెలకొల్పి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఈనెల30వ తారీకు వరకు ప్రతిరోజు జనరల్ ఫిజీషియన్ ఔట్ పేషెంట్స్ కు ఉదయం గం:10

నుండి సాయంత్రం గం :5 వరకు,గర్భిణీలకు ఉదయం గం:10 నుండి మధ్యాహ్నం గం:2 వరకు,పీడియాట్రిక్స్ (చిన్నపిల్లల) ఔట్ పేషెంట్స్ కు సాయంత్రం గం:5 నుండి రాత్రి గం:8ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత కన్సల్టెన్సీ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా తమ హాస్పిటల్ డయగ్నిస్టిక్ సెంటర్లో 20% రాయితీ ఇస్తున్నామన్నారు. తమ హాస్పిటల్ లో ఇన్ పేషెంట్ లకు తక్కువ ఫీజులు తీసుకొని కార్పొరేట్ స్థాయిలో సేవలు అందిస్తున్నామన్నారు. డాక్టర్ అన్వేష్,డాక్టర్ బానుచందర్,డాక్టర్ స్వాతి, డాక్టర్ పావనిలు సుమారు 3000 మంది పేషెంట్లకు వైద్య శిబిరంలో బిపి,షుగర్, థైరాయిడ్, గైనకాలజీ, డెంటల్,డెర్మటాలజీ తదితర సమస్యలకు సలహాలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సన్ సీడ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు(మజ్జిగ), పంపిణీ ఏర్పాటు చేయడం అభినందనీయం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి,ఏప్రిల్ 17,(ప్రజా కలం ప్రతినిధి)

సోలీస్ ఐ కేర్ హాస్పిటల్ సొంత ఖర్చులతో ఈసీఐఎల్ , రాధిక థియేటర్ చౌరస్తా, వంపుగూడ లో మూడు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి

సోలిస్ హాస్పిటల్ డైరెక్టర్ నందసంపాటి భార్గవ్ రామ్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.గత 15 సంవత్సరముల నుండి ఎండాకాలంలో పేదలకు చల్లటి త్రాగు నీరు మరియు మజ్జిగ ఇవ్వడం ఎంతో అభినందనీయం,పుణ్యం వస్తుందని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా పానకం,మజ్జిగ,ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి,మహేష్ సుబ్బారావు,చంద్రశేఖర్ విజయేందర్ రెడ్డి, కుమారస్వామి,రహీం,సంధ్య విజయలక్ష్మి నీరజ మోహన్ రంగారెడ్డి ముఖేష్,రాజశేఖర్ రెడ్డి, సాయి రెడ్డి,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజికతత్వ అన్వేషి..!

మతాన్ని నమ్ముకుంటే
మత విమర్శకులు
మత విద్వేషకులు
మతోన్మాదులు
నా మతం గొప్పది నీ మతం చెడ్డది అంటూ..మతఘర్షణలకు దిగి
నా నమ్మకాన్ని వమ్ము చేసిరి
అందుకే మతాన్ని వదులుకున్న
ప్రేమ' మత'తత్వాన్ని అలవర్చుకున్న

కులాన్ని నమ్ముకుంటే
గుణహీనులు
బలహీనులు
కులహంకారులు
వివక్షతతో కూడిన పక్షపాతం చూపిరి
అందుకే కులాన్ని వదులుకున్న
గుణస్వభావాన్ని ఏర్పరచుకొన్న

జాతిని నమ్ముకుంటే
అవినీతిపరులు
ఆకతాయిపరులు
నీతిమాలినోళ్ళు
మనిషికి మనిషికి మధ్య శారీర చర్మ సౌందర్యాన్ని నలుపు తెలుపు అని రంగు భేదాభిప్రాయాలు సృష్టించి తెగలుగా మార్చి
నా నమ్మకాన్ని హేళన చేసిరి
అందుకే జాతిని వదులుకున్న
నీతి,నిజాయితీ మేలుకొలుపుకున్న
ప్రేమతో గుణస్వభావాన్ని మార్చుకొని నీతిని నేర్చుకున్నా.!

ప్రేమగుణనీతి ఎప్పటికీ చరిత్రలో ఉండాలని
విశాల దృక్పథంతో ఈ సువిశాల విశ్వప్రాంగణంలోని నెలకొని ఉన్న సామాజిక
అసమానతలకు చరమగీతం పాడాలని
కులం కంటే గుణము గొప్పది గుణాన్ని మేలుకొలుపుదామని
నా ఉద్దేశాన్ని ఉద్ఘటిస్తూన్నాను

మతం కంటే మానవత్వం గొప్పది మానవత్వంతో సమాజాన్ని జాగృతం
చేద్దామని ఆశభావాన్ని బలంగా వ్యక్తం చేస్తున్నాను
జాతి కంటే నీతి గొప్పది అవినీతి ఎక్కడున్నా అంతమొందిద్దామని తోటి కవులతో ప్రతిజ్ఞ చేయుచున్నాను

నమ్మకాల కంటే ఎక్కువ వాస్తవాలకు ప్రాధాన్యత ఇద్దాం
మనిషిగా జీవిద్దాం తోటి మనుషుల మనసును గెలుద్దాం

("విశ్వ మానవాళికి
ఈ కవిత్వం అంకితం")

విజ్ఞాన కళా నేత్రం
కవి రాజా

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

పార్టీలు వేరు.. ప్రభుత్వాలు వేరు..

హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికలకు ముందు తెలంగాణ రాజకీయాలు కాక రేపుతున్నాయి.. నేతలు పోటాపోటీగా విమర్శలు చేసుకుంటున్నారు. ఇవి ఒక ఎత్తయితే.. ఇండియా టీవీ నిర్వహించిన "ఆప్ కీ అదాలత్" కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరొక ఎత్తు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రోమోను ఆ ఛానల్ విడుదల చేసింది. పూర్తి కార్యక్రమాన్ని యూట్యూబ్ వేదికగా శనివారం రాత్రి నుంచి స్ట్రీమ్ చేయనుంది.. సీనియర్ జర్నలిస్ట్ రజత్ శర్మ నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పలు ప్రశ్నలకు మొహమాటం లేకుండా చెప్పారు. ఈ కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి రోల్స్ పేరుతో ఇండియా టీవీ ప్రసారం చేస్తోంది. వాస్తవానికి ఉత్తర భారత దేశంలో ని మీడియా దక్షిణాది నేతలకు అంతగా ప్రాధాన్యం ఇవ్వదనే విమర్శలు ఉన్నాయి. కానీ తొలిసారిగా రేవంత్ రెడ్డి ఇండియా టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూ ద్వారా తన బలమైన ముద్రను వేశారని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారుఈ ఇంటర్వ్యూలో "రాహుల్ గాంధీ నరేంద్ర మోడీని కౌకదార్ చోర్ హై అంటారు.. మీరు మాత్రం మోడీ ని బడే బాయ్ అని అన్నారు" అని రజత్ ప్రశ్నించగా.." నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చారు. ఇద్దరం ఒకే వేదికపై కూర్చున్నాం. ప్రధానమంత్రిగా ఆయన దేశానికి నాయకత్వం వహిస్తున్నారు. నాకు మాత్రమే కాదు దేశంలోని రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందరికీ ఆయన పెద్దన్నలాంటివాడు. గుజరాత్ రాష్ట్రానికి గిఫ్ట్ సిటీ ఇచ్చారు. సబర్మతి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా మూసి రివర్ ఫ్రంట్ ఇవ్వండి. మా అభివృద్ధికి నిధులు ఇచ్చి పెద్దన్న పాత్రకు సంపూర్ణమైన న్యాయం చేయండి. అని మాత్రమే అన్నానని" రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.."నరేంద్ర మోడీతో తన భేటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధినేతల మధ్య సమావేశమని.. దీనిని రాజకీయ కోణంలో చూడొద్దని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉండాలని.. వ్యవస్థలతో నేను పోరాడబోనని" రేవంత్ ప్రకటించారు. "అదానిని

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మాత్రమే కోరానని.. అంతేతప్ప దోపిడీ చేయాలని కాదని.. తెలంగాణ రాష్ట్రంలో అదానీ దోపిడీ చేస్తే ఊరుకునే రకం నేను కాదని" రేవంత్ స్పష్టం చేశారు.కెసిఆర్, కేటీఆర్ పై ఆగ్రహం ఉన్నారు కదా.. వారి ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాల పట్ల సమీక్ష చేస్తున్నారు కదా.. మీ నిర్ణయం ఎలా ఉండబోతోంది".. అని రజత్ ప్రశ్నించగా.." నేను కేటీఆర్, కెసిఆర్ ను కొట్టాలి అనుకుంటే ఈ కుర్చీ అవసరం లేదు. అసెంబ్లీలో ఉన్న కుర్చీ చాలు. కానీ నేను వ్యక్తిగతంగా ఎవరితోనూ వైరం పెట్టుకోను. కెసిఆర్ ను సింహం అని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. నేను పోరాడి ముఖ్యమంత్రి అయ్యాను. ఎవరి దయతోను కాలేదు. కెసిఆర్ ను ఆ పార్టీ నాయకులు సింహం అంటున్నారు కాబట్టి.. బయటికి రమ్మని చెప్తున్నా. నేను కూడా తుపాకీ సిద్ధంగా ఉంచుకున్నా. ఒక తూటా చాలు.. నేను పిల్లులు, కుక్కలతో పోరాడే వ్యక్తిని కాదు. నన్ను జైలుకు పంపిన దానికి ప్రతీకారం ఇంకా నేను మొదలుపెట్టలేదు. ఒకవేళ మొదలుపెడితే కథ వేరే విధంగా ఉంటుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై తెలంగాణలో చర్చ కూడా జరగడం లేదు. ఆమె జైలుకు వెళ్లడం మంచిదైందని ఆమె సొంత పార్టీలోని నాయకులే అంటున్నారు. కేటీఆర్ నామీద విపరీతమైన విమర్శలు చేస్తున్నారు. ఆయన సంతోషం మరి రెండు నెలల్లో తేలిపోతుంది పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఐదు సీట్లలో గెలిచేందుకు భారత రాష్ట్ర సమితికి బిజెపి సుపారి ఇచ్చిందని" రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రజత్ అడిగిన ప్రశ్నలకు.. రేవంత్ చెప్పిన సమాధానాలతో ఆ కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులు గట్టిగా చప్పట్లు కొట్టారు. ఈలలు, గోలలతో హడావిడి చేశారు.

కలిసికట్టుగా పనిచేద్దాం.. జీవన్ రెడ్డిని గెలిపించికుందాం

- కార్యకర్తల సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి

జగిత్యాల: కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అందరం కలిసికట్టుగా పనిచేసి నిజామాబాద్ ఎంపీగా తాటిపర్తి జీవన్ రెడ్డి ని గెలిపించుకు0ధమని జగి త్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 47, 48 వార్డుల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా చైర్పర్సన్ జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులుతాటిపర్తి రామచంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూత్వరలో జరగబోయేపార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి కార్యకర్త , జీవన్ రెడ్డికి అన్న, తమ్ముడి

లాగా పనిచేయా లని పిలుపునిచ్చారు. జీవనన్న గళాన్ని పార్లమెంటులో వినిపించే విధంగా అలాగే నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలకు సేవ చేసే విధంగా జీవన్ రెడ్డి గెలుపుకు మనమందరం కష్టపడి పనిచేయాలని జ్యోతి కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం , విజయలక్ష్మి లు మాట్లాడుతూ ఓడినా, గెలిచిన ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే ప్రజనాయకుడు జీవన్ రెడ్డి అని కొనియాడారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించారని, అలాగే ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నేనే జీవన్ రెడ్డి అన్న మాదిరిగా పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసి జీవన్ రెడ్డి ని ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపించాలని విజయలక్ష్మి, నాగభూషణం లు కోరారు. సమావేశంలో 47 ,48 వార్డు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభ్యర్థిగా కొప్పు భాష?

హైదరాబాద్ : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతోపాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక కూడా జరుగనుంది. ఈమేరకు అధికార కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్, బీజేపీ ఈ సీటుపై కన్నేశాయి. మాజీ ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ గద్దర్ కూతురు వెన్నెలను, బీజేపీ శ్రీగణేశ్‌ను బరిలో దించాయి. ఎన్నికల్లో గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. దీంతో ఉప ఎన్నికల్లో ఈ సీటును నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్, తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో గత ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన శ్రీగణేశ్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్

ఇచ్చింది. ఇక లాస్య నందిత దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి నివేదితకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. మొన్నటి ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన బీజేపీ ఈసారి ఎలాగైనా గెలవాలని భావిస్తోంది. ఈమేరకు గట్టి అభ్యర్థిని బరిలో దింపేందుకు కసరత్తు చేస్తోంది. పార్టీ కోసం కష్టపడే వారికి కంటోన్మెంట్ టికెట్ ఇవ్వాలని కమలం పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ అభ్యర్థిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు భాష పేరు వినిపిస్తోంది. భాష దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి. రంగారెడ్డి జిల్లా యాచారం ఆయన స్వగ్రామం. చిన్నతనం నుంచి జాతీయ భావాలు కలిగిన నేత. విద్యార్థి ఉద్యమాల్లోనూ కీలకంగా వ్యవహరించారు. 1999 నుంచి ఏబీవీపీలో చురుకైన విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం మొదలు పెట్టారు. అంచెలంచెలుగా ఎదిగి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి సమస్యలపై అనేక పోరాటాలు చేసి కేసుల పాలయ్యారు. 2009లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2012లో బీజేవైఎం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2013లో యాచారం గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు ఇక 2016 నుంచి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2019లో యాచారం ఎంపీటీసీగా తన భార్యను గెలిపించుకున్నారు. ఇతర పార్టీల నేతలు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా పార్టీ కోసం కట్టుబడి పనిచేస్తున్నారు. దీంతో ఆయన సేవలను గుర్తించిన బీజేపీ అధిష్టానం అతడిని దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. ఇటీవలే ఆయన పదవీకాలం పూర్తయింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆయనకు కంటోన్మెంట్ టికెట్ ఇస్తే గెలుస్తాడని భావిస్తోంది. ఈమేరు భాషతోపాటు, మరో ఇద్దరి పేర్లను కూడా రాష్ట్ర అధ్యక్షుడు జాతీయ నాయకత్వానికి పంపినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో బీజేపీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

ప్రతి ఒక్కరం ఓటేద్దాం

- పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య

- మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు పాల్గొనాలి

పెద్దపల్లి : లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ నిర్వహించిన పలు స్వీప్ కార్యక్ర మాలలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య పాల్గొన్నారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీ,పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఐటిఐ కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి సహాయరిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా పోలింగ్ లో పాల్గొనాలని,ప్రజలను చైతన్య పరిచేందుకు ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజాస్వామ్యం లో మన ఓటు హక్కుతో మన పాలకులకు ఎన్నుకోవడం జరుగుతుందని, మే13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.బసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళకారులు ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో,మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సి.డి.పి.ఓ.లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో షరా కుమ్ములాటలే..

హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికల్లో బంపర్ మెజారిటీ తీసుకొస్తామని బీరాలు పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు వర్గ విభేదాశాలతో తన్నుకుంటున్నారు. కొత్త–పాత నేతల మధ్య సమన్వయ లోపంతో రోడ్డెక్కి గగ్గోలు పెడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ కేడర్‌ను సిద్ధం చేస్తున్న నేతలు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. కేవలం ఒక్క వరంగల్ పశ్చిమ నియోజకవర్గ లో మినహా మిగిలిన అన్ని నియోజక వర్గాల్లో సన్నాహక సమావేశాలు రచ్చ రచ్చ అయ్యాయి. పరకాల నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖను ఆహ్వానించకపోవడంతో కొండ వర్గీయులు భగ్గుమన్నారు.. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి తన వర్గాన్ని మాత్రమే ప్రోత్సహిస్తూ కొండ వర్గీలను అనగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇరువర్గాలు బాహాబాహికీ దిగారు.మంత్రి కొండా సురేఖ లబ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయుల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మంత్రి కొండా సురేఖ వర్గీయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మరింత ఆగ్రహంతో ఊగి పోయిన కొండా వర్గీయులు కొందరు రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. పొరుగు నియోజకవర్గం నుండి పరకాలకు వలస వచ్చినా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై నమ్మకంతో గెలిపిస్తే తమను తొక్కేస్తున్నాడని ఆరోపించారు.ఎప్పటినుండో పార్టీ కోసం పని చేస్తున్న వారిని పక్కనపెట్టి తన అనుచర వర్గాన్ని, కొత్తగా పార్టీలో చేరిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. పార్టీ గెలుపు కోసం పనిచేసిన తమకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. పార్లమెంట్ నియోకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా మంత్రి ని ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. గతంలో ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా పనిచేసిన కొండా సురేఖను ఆహ్వానించక పోవడం దారుణం అని నిలదీశారుమరోవైపు ఇదే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తిలో కూడా వర్గ విభేదాలు భగ్గుమన్నాయి.

దేవరుప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఝాన్సీరెడ్డి నేతృత్వంలో పార్టీలోకి చేరికలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అనుచరులు ఆందోళనకు దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది.. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఝాన్సీరెడ్డి అక్కడి వెళ్లి పోయారు. మరోవైపు పోలీసులు ఒకవర్గం కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. చూడాలి మరీ లోక్‌సభ ఎన్నికల వేళ పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు ఎటువైపు దారి తీస్తాయో..!

మన ఆరోగ్యం.. మన చేతిలో..

- ఈ ఎండా కాలం లో కాస్త ఆరోగ్యం మీద శ్రద్ధ పెడదాం

- లేకపోతే పరిణామాలు తప్పవు అంటున్నారు ఆరోగ్య నిపుణులు

మధిర : మధిర ఎండ దెబ్బకు హార్ట్ ఎటాక్ వస్తుందా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.ఏడాది ఎండలు విపరీతంగా ఉన్నాయి. ఎండాకాలం మొదలైన రోజు నుంచే. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. జనాన్ని అల్లాడిస్తున్నాడు. దీంతో వడగాలులు కూడా విపరీతంగా వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు డాక్టర్లు. ఎండదెబ్బకి గుండెపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్తున్నారు. హార్ట్ పేషంట్లు, ఆరోగ్యంగా ఉన్న వాళ్లు ప్రతి ఒక్కరు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మరి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎండ దెబ్బకు గుండెపోటు. ఎండాకాలంలో వీచే ఈ వడగాలుల వల్ల. గుండెకు సంబంధించి వ్యాధులు వస్తాయని గతంలో చాలా స్టడీస్‌లో తేలినట్లు నిపుణులు చెప్తున్నారు. 2015 2020 మధ్య చైనాలో సంభవించిన హార్ట్ ఎటాక్ మరణాలకు ఎండ దెబ్బ కారణం అని తేల్చినట్లు డాక్టర్లు చెప్పారు. పెద్ద వయసు వాళ్లు మాత్రమే కాకుండా చిన్న వయసులో కూడా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయినట్లు స్టడీస్ చెప్తున్నాయి.

ఎండ దెబ్బకు, హార్ట్ ఎటాక్‌కు లింక్?

ఎండదెబ్బ తగిలితే హార్ట్ ఎటాక్ ఎలా వస్తుందనే అనుమానాలు, దానికి దీనికి లింక్ ఎలా అనే ప్రశ్నలు చాలా మందిలో తలెత్తుతున్న నేపథ్యంలో రిసెర్చ్ లు ఈ విధంగా చెప్తున్నాయి. శరీరాన్ని ఆయిల్ మెషిన్ తో పోల్చారు డాక్టర్లు. హీట్ వేవ్ టైంలో అది ఎక్కువగా పనిచేస్తుంది అని చెప్పారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తట్టుకోవాలంటే.గుండె మామూలు కంటే ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. రక్త ప్రసరణ కావాలంటే. చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. ముఖ్యంగా స్కిన్ విషయంలో చమటను బయటికి పంపేందుకు హార్ట్ ఎక్కువగా పనిచేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఎండాకాలంలో ఎక్కువగా చమట పట్టడం వల్ల.ఫ్లూయిడ్స్ లాస్ అవుతాం. దీంతో రక్తం చిక్కబడి.పంప్ చేయడం కష్టం అవుతుంది. దీనివల్ల హార్ట్ మీద ఒత్తిడి ఎక్కువై సరిగ్గా పనిచేయదు అని చెప్తున్నారు డాక్టర్లు. ఈ ఎక్స్ ట్రా వర్క్ లోడ్ వల్ల హార్ట్ ఎటాక్ రావడం, హార్ట్ ఫెయిల్ అవ్వడం లాంటివి జరుగుతాయట.

పెద్దవాళ్లు జాగ్రత్తగా ఉండాలి..

ఈ ఎండలకు ఏ వయసు వారైనా ఎండ దెబ్బ బారిన పడతారు. అయితే, పెద్దవాళ్లు ముఖ్యం 70 ఏళ్లు పైబడిన వాళ్లు ఇంకా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు డాక్టర్లు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్లు, డయాబెటిస్, లంగ్స్ ప్రాబ్లమ్స్ ఉన్నవారు ఇంకా జాగ్రత్త వహించాలని, వాళ్లకి రిస్క్ ఇంకా ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నారు. ఎండలో పనిచేసేవాళ్లు, హార్డ్ వర్క్ చేసేవాళ్లు కూడా తగిన జాగ్రత్తలు

తీసుకోవాలంటున్నారు. అధికంగా చెమట పట్టడం, వాంతులు, వీక్ నెస్, నీరసం లాంటి లక్షణాలు ఉంటే.. కచ్చితంగా వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని సూచిస్తున్నారు హెల్త్ నిపుణులు.

ఎండ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

ఎండదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు డాక్టర్లు. గుండెకి సంబంధించి కూడా జాగ్రత్తలు పాటించాలని అంటున్నారు. చిన్న చిన్న జాగ్రత్తలే పెద్ద పెద్ద ప్రమాదాల బారి నుంచి మనల్ని రక్షిస్తాయి. మరి ఏ జాగ్రత్తలు తీసుకోవాలంటే బాడీని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఫ్లూయిడ్స్ ఎక్కువగా తీసుకోవాలి. దాహం వెయ్యకపోయినా.. తగినన్ని నీళ్లు కచ్చితంగా తాగాలి. ఉత్తి నీళ్లలో లవణాలు ఉండవు కాబట్టి, ఓఆర్ఎస్ కొబ్బరి బొండం, మజ్జిగ, లెమన్ వాటర్, ఒక గ్లాసు నీళ్లలో చిటికెడు ఉప్పు, ఒక చెంచా పంచదార కలిపిన వాటర్,ఎలక్ట్రోలైట్ రిచ్ ఫ్లూయిడ్స్ హెల్ప్ అవుతాయి. అవసరమైతే వైద్యుల సూచన మేరకు సెలైన్ పెట్టించుకోవలసి ఉంటుంది. ఎండలో నుంచి వెళ్లి వచ్చిన తరువాత వెంటనే ఏసీ రూమ్ లోకి వెళ్ళకూడదు. వెంటనే చల్లని నీరు తాగకూడదు. రోడ్డు మీద దొరికే పానీయాలు తాగకూడదు. కూల్ డ్రింక్స్, ఆల్కహాల్ తాగకూడదు.వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే డాక్టర్లని సంప్రదించాలి. ఎండలో ఎక్కువగా తిరగకపోవడం మంచిది. 10 గంటల నుంచి 4 గంటల వరకు ఇండోర్ లో ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. ఎండాకాలానికి తగ్గట్లుగా డ్రెస్ చేసుకోవాలి. లైట్ వెయిట్, లైట్ కలర్, కాటన్ డ్రెస్సులు వేసుకుంటే బెటర్. మెడికేషన్ లో ఉన్నవాళ్లు సమ్మర్ కి తగ్గట్లుగా ఎడ్జస్ట్మెంట్స్ చేసుకోవాలి. డాక్టర్ ని సంప్రదించి మార్పులు చేసుకుంటే మంచిది. ఇంట్లో వాళ్లు, చుట్టుపక్కల వాళ్లను కూడా గమనిస్తూ ఉండాలి. బయట పనులు చేసుకునేవాళ్ల జాగ్రత్త చూసుకుంటే వాళ్లకు మంచి చేసిన వాళ్లు అవుతాం. గమనిక.పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. మానసిక, శారీరక ఆరోగ్యానికి సంబంధించి. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఊటుకూరు భాస్కరరావు, హెల్త్ సూపర్వైజర్, పీహెచ్సీ మాటూరు పేట

మండిపోతున్న ఎండలు.. విద్యుత్ వినియోగం డిమాండ్

ముంబై : వేసవిలో భానుడి వేడి మాత్రమే కాదు.. దాంతోపాటు విద్యుత్తు వినియోగం కూడా పెరుగుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం వినియోగించే ఎయిర్ కండిషనర్లు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో రావడంతో ఈ డిమాండ్ నానాటికీ పెరుగుతూ పోతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే దక్షిణాది రాష్ట్రాల్లో ఎండ వేడి పెరిగిపోగా.. ఈ సీజన్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ సైతం హెచ్చరించింది. ఈ పరిస్థితుల్లో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో విద్యుత్ డిమాండ్ కూడా ఆ మేరకు పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఆ డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం 'విద్యుత్ చట్టం–2003'లోని సెక్షన్ 11ను ప్రయోగించింది. ప్రత్యేక అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్తును ఉత్పత్తి చేసే సంస్థలను నియంత్రించే అధికారాన్ని ఈ సెక్షన్ కేంద్ర ప్రభుత్వానికి కట్టబెడుతోంది. ఆ మేరకు ఏ విద్యుత్తు సంస్థ తమ గరిష్ట సామర్థ్యానికి లోబడి ఎంత మొత్తంలో విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇప్పుడు దేశంలో పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కేంద్రం సెక్షన్ 11ను ప్రయోగిస్తోంది.పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను తీర్చడం కోసం గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్‌ల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 11 ప్రకారం అన్ని గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం దేశంలో గ్యాస్ ఆధారిత విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు ఉపయోగంలో లేవు. డిమాండ్ పెరిగినప్పుడు మాత్రమే వీటి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసి కొరత లేకుండా చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సెక్షన్ 11 ఉత్తర్వులు 2024 మే 1 నుంచి జూన్ 30 వరకు విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ అంశాల్లో అమల్లో ఉంటాయి. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లకు సమానంగా గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్తు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రెండూ కూడా ఇతర విధానాల ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్తు కంటే ఖరీదు ఎక్కువ. కొరత ఏర్పడే పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వం ఈ రెండు రకాల విద్యుత్తును ఉత్పత్తి చేయించి వినియోగదారులకు అందుబాటులోకి తెస్తోంది.దేశీయ విద్యుత్తు అవసరాలు, ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు లెక్కలు వేసే గ్రిడ్–ఇండియా సంస్థ ఈ విషయంలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. సెక్షన్ 11 ప్రకారం గ్యాస్ బేస్డ్ పవర్ ప్లాంట్లు ఎంత మేర విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది గ్రిడ్–ఇండియా నిర్ణయిస్తుంది. ఆ సంస్థ నుంచి వచ్చే ఆదేశాల మేరకు గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు విద్యుదుత్పత్తి చేయాల్సి ఉంటుంది. ఈ విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తయిన విద్యుత్తును పంపిణీ లైసెన్సులతో పాటు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీపీఏ)లు కుదుర్చుకున్న సంస్థలు తీసుకుంటాయి. అదనపు విద్యుత్తును విద్యుత్ మార్కెట్లో అందుబాటులో ఉంచుతారు. తద్వారా ఒప్పందాలు కుదుర్చుకోని సంస్థలు సైతం గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాల నుంచి ఉత్పత్తయిన విద్యుత్తును వినియోగించుకోగల్గుతాయి. వేసవి విద్యుత్ డిమాండ్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ' చైర్మన్ అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కేవలం గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ద్వారా మాత్రమే కాకుండా ఇతర ప్రత్యామ్నాయ చర్యల ద్వారా కూడా విద్యుత్ డిమాండ్‌ను తీర్చాలని ప్రభుత్వం నిర్ణయించి, కొన్ని చర్యలు చేపట్టింది. వేసవిలో జరిగాల్సిన పవర్ ప్లాంట్ల మెయింటెన్సును వర్షాకాలానికి మార్చాలని, తద్వారా మెయింటెనెన్స్ సమయంలో నిలిచిపోయే విద్యుత్తు సమస్యను అధిగమించాలని నిర్ణయించింది. అలాగే ఇప్పటికే ఉన్న వివిధ రకాల విద్యుత్ ప్లాంట్లలో అదనపు సామర్థ్యాన్ని జోడించే పనులు వేగవంతం చేయడం ద్వారా కూడా అధిక డిమాండును అందుకోవచ్చని భావిస్తోంది. మరోవైపు థర్మల్ పవర్ ప్లాంట్లలో తలెత్తే పాక్షిక అంతరాయాలను తగ్గించడం ద్వారా నిరంతర సరఫరాకు వీలు కల్పిస్తోంది. క్యాప్టివ్ జనరేటింగ్ పవర్ స్టేషన్‌ల నుంచి మిగులు విద్యుత్‌ను ఉపయోగించాలని కేంద్రం నిర్ణయించింది. అలాగే పవర్ ఎక్స్చేంజ్‌లో మిగులు విద్యుత్తును అమ్మకానికి అందుబాటులో ఉంచడం ద్వారా అవసరమైన రాష్ట్రాలు, విద్యుత్ పంపిణీ సంస్థలు తమ అవసరాల మేరకు కొనుగోలు చేయడానికి వీలుంటుంది. మరోవైపు పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తిని అందించడానికి దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లపై సెక్షన్ 11 అమలు చేస్తోంది.

వివేక హత్య సెంటిమెంట్ ఫలిస్తుందా?

కడప : ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్ కుటుంబ సభ్యుల మధ్య పోటీనే ఎక్కువ మందిని ఆకర్షిస్తోంది. షర్మిల అన్నపై పోరాటంలో తగ్గకూడదని డిసైడయ్యాక.. చివరికి సెంటిమెంట్ రాజకీయాలు పండిస్తున్నారు. అన్న కోసం ప్రచారం చేయకుండా తల్లిని కూడా అమెరికా పంపించేశారు. ఇప్పుడు మరో సోదరి, వివేకా కుమార్తె సునీతతో కలిసి.. అన్యాయమైపోయిన ఆడబిడ్డమని అండగా ఉండాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. ఈ సెంటిమెంట్ పండితే వైఎస్ఆర్సీపీకి ఇబ్బందిక పరిస్థితులు ఎదురవుతాయి. కౌంటర్ గా ఎవరు సమాధానం ఇచ్చినా అది ప్రజల్లో మరింత చర్చకు కారణం అవుతుంది. అదే సమయంలో ఏమీ మాట్లాడకపోతే వారు చేస్తున్న ఆరోపణలు నిజమనుకునేవారి సంఖ్య పెరుగుతుంది. ఈ అంశాన్ని రాజకీయ ఎజెండాగా మార్చాలనుకున్న షర్మిల ప్లాన్ లో వైసీపీ తప్పక భాగం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంగు చాచి అడుగుతున్నా ఆదరించండి అని షర్మిల అడుగుతున్న దృశ్యాలు కరుడుగట్టిన జగన్ అభిమానినైనా కాసేపు ఆలోచింప చేసేలా ఉన్నాయి. పులివెందులలో ప్రచారం చేస్తున్న షర్మిల, సునీత మహిళా సెంటిమెంట్ ను ప్రయోగిస్తున్నారు. తాను వైఎస్ఆర్ బిడ్డనని .. తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అన్న జగన్ రెడ్డి రోడ్డున పడేశారని నేరుగా చెబుతున్నారు. ఆడిపిల్లలు అలా రోడ్డున పడి దీనంగా తమకు అండగా ఉండాలని వేడుకుంటూంటే.. ఓటర్లకు అయ్యో పాపం అనిపించక మానదు. జగన్ పై పోరాటంలో ఎక్కడా షర్మిల ఎక్కడా తగ్గకూడదని నిర్ణయించుకున్నారు. వైఎస్ షర్మిల కడప లోక్ సభ బరిలోకి దిగారు. ఆమె ఒంటరి పోరాటం చేయాలి. పార్టీ సపోర్ట్ లేదు. తాను ఉన్న పార్టీకి క్యాడర్ లేదు. ఆర్థికపరమైన మద్దతు లభించదు. అన్ని సవాళ్లనూ ఒంటరిగా ఎదుర్కోవాలి. అయినా షర్మిల మొదటి అడుగు చాలా స్పష్టంగా వేశారు. ఓటింగ్ ఎజెండాను ఖరారు చేసే ప్రయత్నం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డకా... వివేకా హంతకుడిగా ఎవరికి ఓటేస్తారని ప్రశ్నించడం ప్రారంభించారు. ఈ స్ట్రాటజీ పవర్ ఫుల్ అనుకోవచ్చు. ఈ అంశాన్నే ప్రజల్లో చర్చకు పెడితే షర్మిల ప్రయత్నం సక్సెస్ అయినట్లే. అయితే ఇందులో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కడప జిల్లా వైఎస్ కుటుంబం కంచుకోట. ఆ కుటుంబం రాజకీయాల్లో నిలదొక్కుకున్న తర్వాత మరొకరు గెలిచిన చరిత్ర లేదు. కానీ ఇప్పుడు కడప లోక్ సభ నుంచి వైఎస్ కుటుంబసభ్యులే పోటీ పడుతున్నారు. అదీ కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డలే తలపడుతున్నారు. వైసీపీ తరపున అవినాష్ రెడ్డి పోటీ చేస్తున్నా.. జగన్ పోటీ చేస్తున్నట్లే లెక్క. అంత ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఆయనకు టిక్కెట్ కేటాయించారు. కాంగ్రెస్ తరపున వైఎస్ బిడ్డ షర్మిల పోటీ చేస్తున్నారు. షర్మిలకు కుటుంబ పరమైన సపోర్ట్ ఉంది. కానీ వారెవరూ ధైర్యంగా ముందుకు రావడం లేదు. చివరికి సొంత తల్లి కూడా షర్మిలకు మద్దతుగా ప్రచారం చేసే పరిస్థితి లేదు. విజయలక్ష్మి చాలా కాలంగా జగన్ తో పాటు ఉండటం లేదు. షర్మిలతోపాటే ఉంటున్నారు. విజయలక్ష్మి పుట్టిన రోజు నాడు.. చివరికి జగన్ పుట్టిన రోజు కూడా ఆమె జగన్ ఇంటికి వెళ్లడం లేదు. అయితే ఎన్నికల సమయం కావడంతో.. తల్లితో ప్రచారం చేయించుకోవాలని అనుకుంటున్నారు. షర్మిల కూడా అదే ఆలోచనలో ఉన్నారు. ఒకరికి అనుకూలంగా.. మరొకరికి వ్యతిరేకంగా ప్రచారం చేయలేక అమెరికా వెళ్లిపోయారు.

చాలా మంది బంధు వులదీ అదే పరిస్థితి. కానీ అంతర్గతంగా ఎక్కువ మంది మద్దతు షర్మిలకే ఉంటుందని అంచనా వేస్తున్నారు. షర్మిల, సునీత చేస్తున్న ప్రచారంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి ఇబ్బందికరంగా మారడంతో మేనత్త విమలారెడ్డి రంగంలోకి దిగారు. షర్మిల, సునీత .. అవినాష్ రెడ్డిని హత్య చేస్తూంటే చూశారా అని ప్రశ్నిస్తున్నారు. కుటుంబ పరువును రోడ్డు మీదకు లాగుతున్నారని ఇకనైనా నోర్మూసుకోవాలని సలహా ఇచ్చారు. అయితే విమలారెడ్డి వ్యాఖ్యలకు షర్మిల గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. కొడుకుకు జగన్ ఇచ్చిన కాంట్రాక్టులతో విమలారెడ్డికి బాగానే గిట్టుబాటు అయిందని .. అందుకే ఇలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విమలారెడ్డి స్పందనతో వివేకా హత్యకేసు విషయం మరింతగా చర్చల్లోకి వచ్చింది. రాజకీయాల్లో ప్రజాతీర్పును ఆషామాషీగా అంచనా వేయలేం. ఒకే ఒక్క అంశం ఎన్నికలను ఏకపక్షంగా మార్చేస్తుంది. కడపలో ఇప్పుడా వివేకా హత్య కేసు. వివేకాను ఎవరు హత్య చేశారో.. ఎవరు చేయించారో సీబీఐకి తెలియక పోవచ్చు కానీ సీఎం జగన్ చెప్పినట్లుగా కడప ప్రజలందరికీ తెలుసు. ఇప్పుడు కొత్తగా షర్మిల, సునీత చెప్పాల్సిన పని లేదు. ఆ విషయం వారికి కూడా తెలుసు. అందుకే.. ఓ నేరేషన్ క్రియేట్ చేసి ఎన్నికలకు వెళ్తున్నారు. షర్మిల ఎంపీ కావడం.. వైఎస్ వివేకా చివరి కోరికగా ప్రచారం చేస్తున్నారు. వైఎస్ వివేకా హత్య ఎజెండాగానే ఎన్నికలు జరగాలని.. షర్మిల కోరుకుంటున్నారు. వైఎస్ తో అనుబంధం పులివెందుల ప్రజలకు ఎక్కువ కాబట్టి.. ఓటర్లలో మార్పు అనేది వస్తే అక్కడే తీవ్ర ప్రభావం చూపుతుంది. అదే జరిగితే.. మొదటికే మోసం వస్తుంది. మొత్తంగా షర్మిల న్యాయం చేయాలన్న దీనమైన విజ్ఞప్తులతో ప్రజల్లోకి వెళ్తే... సెంటిమెంట్ పండుతుంది. దీనికి విరుగుడుగా భారతి వేసే ప్రణాళికలు కీలకం కానున్నాయి. లేకపోతే.. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చని షర్మిల, సునీత నిరూపించే అవకాశం ఉంది.

జగన్ గులకరాయి..కథ

విజయవాడ : రాష్ట్రవ్యాప్తంగా సీఎం జగన్ బస్సు యాత్ర చేపడుతున్నారు. రాయలసీమలో విజయవంతంగా ఈ యాత్ర పూర్తయింది. కానీ గుంటూరు జిల్లాకు వచ్చేసరికి యాత్ర తడబడింది. రకరకాల కారణాలు చెప్పి బస్సు యాత్రను నిలిపివేశారు. అయితే విజయవాడలో అడుగుపెట్టిన బస్సు యాత్రకు చిన్నపాటి అవాంతరం ఎదురయ్యింది. ఏపీ సీఎం జగన్ పై ఎవరో గుర్తు తెలియని వ్యక్తి గులకరాయి విసిరారు. దీంతో ఆయనకు కంటి పై భాగంలో గాయమైంది. ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. చంద్రబాబు పై నెపం వేస్తూ అంబటి రాంబాబు లాంటి నేతలు రంకెలు వేయడం ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ఒక అధికారపక్ష నేతను టచ్ చేస్తారా? టచ్ చేస్తే ఎలాంటి పరిస్థితులు ఉంటాయో తెలియదా? అసలే సానుభూతికి బ్రాండ్ అంబాసిడర్ వైసిపి. అటువంటి వారిని కెలుకుతారా? అన్నది వైసీపీ నేతలకే తెలియాలి.గత ఎన్నికలకు ముందు వివేకానంద రెడ్డి హత్య, అంతకుముందు కోడి కత్తి దాడి ఘటనను ఏ స్థాయిలో వాడుకున్నారు అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ గులకరాయి దాడి ఘటన వ్యూహంగా జరిగిందా? ప్లాన్ ప్రకారం జరిగిందా? అన్నది తెలియాల్సి ఉంది. అయితే ఇప్పట్లో ఇది బయటపడుతుందా? అంటే సమాధానం దొరకని పరిస్థితి. అయితే జగన్ పై రాయి దాడి అనగానే వైసిపి రంగంలోకి దిగింది. వైసీపీ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరికిందని భావించింది. భారీ యాక్షన్ ప్లాన్ ను రూపొందించింది. అయితే ఈ ఘటనను ప్రజలు లైట్ తీసుకున్నారు. గత అనుభవాల దృష్ట్యా ఇది ఫ్రీ ప్లాన్ ఘటనగా నిర్ధారణకు వచ్చారు. అయితే విపక్షాల నుంచి ఆ స్థాయిలో ఎదురుదాడి కూడా ప్రారంభమైంది. ఈ కొత్త నాటకాన్ని ప్రజలు ఎవరూ నమ్మరని విపక్ష నేతలు తేల్చి చెబుతున్నారు. పైగా ఎద్దేవా చేస్తున్నారు.వాస్తవానికి జగన్ బస్సు యాత్రకు అనుకున్న స్థాయిలో ప్రజా స్పందన రావడంలేదని తెలుస్తోంది. జనం అంటే జగన్.. జగన్ అంటే జనం అన్న రేంజ్ లో పరిస్థితి ఉండేది. కానీ బస్సు యాత్రకు ఊహించినంతగా జనాలు రావడం లేదు. ఇప్పటివరకు బస్సు యాత్ర రాయలసీమలో విజయవంతంగా పూర్తయింది. కానీ గుంటూరులో అడుగుపెట్టిన నాటి నుంచి జనస్పందన తక్కువైంది. అందుకే బస్సుయాత్ర ఆపలేక.. కొనసాగించలేక సతమతమవుతున్నారని.. గులకరాయి ఎపిసోడ్ చూపించి.. శాంతిభద్రతలను సాకుగా చూపి బస్సు యాత్రను నిలిపి వేసేందుకే ఈ ప్లాన్ చేశారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. జగన్ పై గులకరాయి వచ్చిన మరుక్షణమే.. దాని వెనుక చంద్రబాబు ఉన్నారన్న ఆరోపణ ప్రజల ముందు తేలిపోయింది. సొంత పార్టీ శ్రేణులు సైతం సేమ్ సీన్ అంటూ లైట్ తీసుకున్నారు. రాయితో తగిలింది చిన్న గాయం. చిన్న బ్యాండేజ్ వేసుకున్నారు. మళ్లీ ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రి డ్రెస్ వేసుకుని వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఆ ఫోటోలను తీసుకొని మీడియాకు రిలీజ్ చేశారు. విపక్షాల ఐక్యతతో జగన్ మైండ్ బ్లాక్ అవుతోంది. మరోవైపు చెల్లెలు షర్మిల, మరో సోదరి సునీత వేస్తున్న ప్రశ్నలకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ సమయంలో గులకరాయితో దెబ్బ తగిలించుకోవడం.. సమస్యల నుంచి బయటపడడానికేనని విమర్శలు చుట్టుముడుతున్నాయి.

సానుభూతి మంత్రం...ఎంత వరకు...

విజయవాడ : ఇటీవల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకర్ పై నడుస్తుండగా కింద పడ్డారు. నుదుటికి గాయమైంది.. అలా కారుతున్న రక్తంతోనే ఆమె ఆసుపత్రికి వచ్చారు. చికిత్స పొందారు. ఆ తర్వాత వెళ్ళిపోయారు.. ఆ ఘటనకు కారణమేంటి అనేది ఇంతవరకూ బయటకు రాలేదు.. ఒక ముఖ్యమంత్రి స్థాయి మహిళ అలా గాయపడటం.. రక్తం కారుతుంటే అలా తీసుకురావడం అనేది ఈ సోషల్ మీడియా కాలంలో ఒకింత "నటన" లాగే కనిపించిందని ఆరోపణలు వినిపించాయి. అంతకుముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె కాలికి కట్టుకట్టుకొని ఎన్నికల్లో ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో ఆమె గెలిచారు..ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై కోడి కత్తితో ఓ యువకుడు దాడి చేశాడు. అప్పట్లో రాజకీయంగా అది సంచలనం సృష్టించింది. ఏపీ పోలీసుల మీద, అక్కడి వ్యవస్థ మీద నమ్మకం లేక జగన్ మోహన్ రెడ్డి హైదరాబాద్ వెళ్లి చికిత్స పొందారు. జగన్ పై జరిగిన దాడిని రాజకీయ కోణంలో టాకిల్ చేయలేక టిడిపి బోర్లా పడింది. ఆ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలిచారు. అయితే ఇంతవరకు ఆ కేసు కు సంబంధించి ఎటువంటి పురోగతీ లేదు. ఈ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పటికీ ఆ కేసు లో అతీగతీ తేలకపోవడం గమనార్హం.ఇక అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల సమయంలో అలిపిరి బాంబు బ్లాస్ట్ జరిగింది. బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో చంద్రబాబు ప్రయాణించారు కాబట్టి ప్రాణాపాయం తప్పింది. కానీ ఆ ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం ఓటమిపాలైంది. వరుసగా కరువు, ప్రభుత్వపరంగా అంతంతమాత్రంగానే చర్యలు ఉండటంతో ప్రజలు కసితో కాంగ్రెస్ కు ఓటు వేశారు. ఏకంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని రెండుసార్లు గెలిపించారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంఘటనలు ఉన్నాయి. వాస్తవానికి రాజకీయాల్లో సానుభూతి అనే అంశం ఇవాల్టిది కాదు. నాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు తరపున ఉన్న ఎమ్మెల్యేలు చెప్పులతో దాడి చేశారు. అప్పట్లో ఆయన బాధిత పక్షంగా ఉన్నారు. ఇవాల్టికి సీనియర్ ఎన్టీఆర్ మీద సానుభూతి వ్యక్తం అవుతుందంటే దానికి కారణం ఆ దాడే. మన సమాజంలో సానుభూతిని మించిన ఆయుధం మరొకటి లేదు. ఎన్నికల సమయంలో దానిని దొరకబుచ్చుకునేందుకు రాజకీయ నాయకులు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే ఈ ప్రయత్నాలలో కొంతమంది మాత్రమే విజయవంతమవుతారు.

అలిపిరి బాంబు బ్లాస్ట్ జరిగినప్పుడు దానిని సానుభూతిగా వాడుకునేందుకు చంద్రబాబు ప్రయత్నించారని ఆరోపణలు ఉన్నాయి. కానీ ఆ ఎన్నికల్లో ఆ సానుభూతి మంత్రం పనిచేయలేదు. అంతిమంగా "చంద్రబాబు మాకేం చేశారు" అనే కోణంలోనే ప్రజలు ఆలోచించారు. అందువల్లే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఇక పశ్చిమ బెంగాల్లో గత ఎన్నికల్లో మమతా బెనర్జీ కాలుకు కట్టు కట్టుకొని ప్రచారం చేశారు. అప్పట్లో జనం దానిని నమ్మారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆమె అదే ట్రిక్ ప్లే చేసేందుకు ప్రయత్నాలు చేశారనే విమర్శలున్నాయి. అయితే అవి ఎంతవరకు ఫలితాన్ని ఇస్తాయి అన్నది మరి కొద్ది రోజుల్లో చూడాలి.ఇక ఏపీ విషయానికొస్తే శనివారం రాత్రి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి జరిగింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి జరగడం ఇది తొలిసారి కాదు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆయనపై కోడి కత్తి దాడి కూడా జరిగింది. అప్పట్లో ఆ ఎన్నికల్లో ఆయన 151 సీట్లతో గెలుపొందారు. యాదృచ్ఛికంగా ప్రస్తుత ఎన్నికల ముందూ ఆయన పై దాడి జరిగింది. అయితే ఈ దాడిని ప్రతిపక్ష నాయకులు, ఓ వర్గం నాయకులు సానుభూతి పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. "నాడు కోడి కత్తి దాడి జరిగినప్పుడు ఇక్కడి పోలీసుల మీద, ఇక్కడి వ్యవస్థ మీద నాకు నమ్మకం లేదన్నారు. వెళ్లి హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఇప్పుడు ఆయనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. పైగా పోలీస్ వ్యవస్థ మొత్తం ఆయన చేతిలోనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లోనే ఆయనపై దాడి జరిగింది. మరి ఇప్పుడు కూడా పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోవాలి కదా.. అంటే ఈ దాడిని కూడా ఎన్నికల్లో సానుభూతి అంశంగా వాడుకునేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు" అంటూ టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు.ఇక వైసిపి నాయకులు చెబుతున్న కోణం మరో విధంగా ఉంది. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి.. సీట్ల పంపకాలు చేసుకున్నప్పటికీ గెలిచే పరిస్థితి లేదని.. అందువల్లే జగన్మోహన్ రెడ్డి పై దాడికి ప్లాన్ చేశారని చెబుతున్నారు. ప్రజాస్వామ్యం లో ఇలాంటి దాడులకు తావు లేదని.. కచ్చితంగా అంతకుమించి సమాధానం మేము చెబుతామని వారు అంటున్నారు. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఒకటి ఉంది.. ఈ రాజకీయ నాయకుడైనా ఎన్నికల ముందు చేసిన పని చెప్పుకోవాలి. ప్రజలకు ఏం చేస్తామో కూడా చెప్పగలగాలి. అలాకాకుండా సానుభూతిని నమ్ముకుంటే అన్ని రోజులు ఒకే విధంగా ఉండవు. రాజకీయాల్లో అలాంటి సంఘటనలు కోకొల్లలు జరిగాయి. అయితే ఇందులో కొంతమంది మాత్రమే విజయవంతమయ్యారు. చాలామంది ప్రజల చేత తిరస్కారానికి గురయ్యారు. సానుభూతి అనేది ఆ క్షణం వరకు పనిచేస్తుందేమో గాని.. దీర్ఘకాలం రక్షణ ఇవ్వలేదు. ఎందుకంటే చేసిన పనే చిరస్థాయిగా నిలిచిపోతుంది. అంతేతప్ప సానుభూతి కాదు. కానే కాదు.

కన్ఫ్యూజన్ సింబల్స్

విజయవాడ : కూటమి ఏర్పాటు చేయడం అంటే చేశారు. కష్టపడి మూడు పార్టీలు కలిశాయి. కానీ మూడు పార్టీలూ మూడు వేర్వేరు గుర్తులపై పోటీ చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో వచ్చే నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఓటర్లు కన్ఫ్యూజన్ కు గురయ్యే అవకాశాలున్నాయి. గుర్తులు ఓటర్లను ఇబ్బంది పెట్టే అవకాశముందన్న అంచనాలు కూడా వినిపిస్తున్నాయి. మూడు పార్టీలూ మూడు గుర్తులు.. జనంలోకి గుర్తును బాగానే తీసుకు పోయినా పోలింగ్ వరకూ వచ్చేసరికి ఓటరు దేనిపై వేయాలన్న దానిపై కొంత గందరగోళానికి గురవుతారన్న టెన్షన్ అభ్యర్థుల్లో ఉంది. ఎందుకంటే మూడు పార్టీల అభ్యర్థులకు మూడు గుర్తులను ఎన్నికల కమిషన్ కేటాయించనుంది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలసి పోటీ చేస్తున్నాయి. ఉమ్మడి ప్రచారాన్ని పెద్దగా నిర్వహించడం లేదు. బీజేపీ పది అసెంబ్లీ స్థానాల్లోనూ, ఆరు పార్లమెంటు నియోజకర్గాల్లో పోటీ చేస్తుంది. జనసేన 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నాయి. తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్ కాగా జనసేన గుర్తు గాజు గ్లాస్. అలాగే బీజేపీ పోటీ చేసే స్థానంలో ఆ పార్టీ అభ్యర్థి గుర్తు కమలం ఉండనుంది. అంటే మూడు గుర్తులను ఓటరు గుర్తుంచుకోవాలి. ఏపీలో రెండు ఎన్నికలు ఒకే రోజు జరగనున్నాయి. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకేతేదీన ఎన్నికలు జరుగుతుండటంతోనే ఇప్పుడు అసలు సమస్య తలెత్తింది. పోలింగ్ కేంద్రంలో రెండు ఈవీఎంలు ఉంటాయి. ఒకటి పార్లమెంటు నియోజకవర్గానికి చెందింది కాగా, రెండోది అసెంబ్లీ స్థానానికి సంబంధించింది. అంటే రెండు ఈవీఎంలలో రెండు గుర్తులపై ఓటరు బటన్ నొక్కాల్సి ఉంటుంది. కూటమి ఏర్పాటు కావడంతో సీట్లను సర్దుబాటు చేసుకుని పోటీకి దిగడంతో ఇప్పుడు కూటమి అభ్యర్థులకు ఇబ్బందిగా మారింది. ఒకే వ్యక్తి చాలా చోట్ల రెండు గుర్తులపై ఓటు వేయాల్సి ఉంటుంది. ఒకే గుర్తు రెండు ఈవీఎంలపై అయితే పరవాలేదు. కానీ సీట్ల సర్దుబాటు జరిగిన చోట ఎంపీ అభ్యర్థికి ఒక గుర్తు మీద, ఎమ్మెల్యే అభ్యర్థికి మరొక గుర్తు మీద బటన్ నొక్కాల్సి ఉంటుంది. ఇది కొంచెం కష్టతరమైన పనే అందుకే ఎక్కువగా క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశముందన్న అంచనాలు వినిపడుతున్నాయి. తమకు తెలియకుండానే ఓట్లు ఇన్‌వాలిడ్ అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదన్న భయం అభ్యర్థుల్లో నెలకొంది. అందుకే ఓటర్ల వద్దకు గుర్తును ఈ కూటమిలోని మూడు పార్టీలు బలంగా తీసుకెళుతున్నారు. ఒకవేళ గాజుగ్లాస్ ను ఫ్రీ సింబల్ ను చేస్తే మాత్రం మరింత క్లిష్టతరమవుతుంది. ప్రతి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తు వచ్చే అవకాశముంది కాబట్టి అప్పుడు మరీ గందరగోళానికి దారితీస్తుందన్న బెదురు మాత్రం కూటమి అభ్యర్థుల్లో కనిపిస్తుంది.

జనసైనికులు తగ్గినట్టేనా

తిరుపతి : తిరుపతి జనసేనలో నెలకొన్న సంక్షోభాన్ని పవన్ కల్యాణ్ దాదాపుగా సర్దుబాటు చేశారు. తిరుపతి అభ్యర్థిగా చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును ఖరారు చేశారు. ఆయనకు వైసీపీ టిక్కెట్ నిరాకరిస్తే జనసేనలో చేరారని.. ఆయనకు తిరుపతి టిక్కెట్ కేటాయించడం ఏమిటని కూటమిలోని అన్ని పార్టీల నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. లోకల్ నేతలను వదిలి బయట నుంచి వచ్చినవారికి టికెట్ ఇవ్వడంపై టీడీపీతోపాటు జనసేన నేతలు .. ఆయనను మార్చాల్సిందేనని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అంతే కాదు పలుమార్లు కార్యకర్తలతో కూడా సమావేశాలు నిర్వహించారు. నాగబాబు ఒకటికి రెండు సార్లు వారిని పిలిపించుకుని మాట్లాడినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. అంతా సద్దుమణిగిపోయిందనకున్న వ్యవహారం రగులుతూనే ఉంది. జరుగుతున్న పరిణామాలు పార్టీ అభ్యర్థి గెలుపుపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో పవన్‌కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగేశారు. మంగళగిరి నుంచి శుక్రవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్న పవన్‌కల్యాణ్ ముందుగా పార్టీ నేతలతో భేటీ అయ్యారు. వారి నుంచి ఇన్‌పుట్స్ తీసుకున్నారు. ఆ తర్వాత కిరణ్ రాయల్, టీడీపీ నేత సుగుణమ్మ లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పొత్తుకు దారి తీసిన పరిస్థితులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. కూటమి నేతలతంతా అరణి శ్రీనివాసులును గెలిపించాలని నేతలను కోరారు. ఈ సారి ఎన్నికల్లో భూమన గెలిస్తే తిరుపతిలో ఎవరూ ఉండలేని పరిస్థితి వస్తుందన్నారు పవన్ కల్యాణ్. తిరుపతిలో జరుగుతున్న అక్రమాలు ప్రతీ ఒక్కరికీ తెలుసని, చివరకు తిరుమల కొండకు వెళ్లే పరిస్థితి లేదన్నారు టీడీపీ-జనసేన మధ్య ఓట్ల బదలాయింపు స్మూత్‌గా జరగాలంటే.. ఎలాంటి వివాదాలు .. అభిప్రాయబేధాలు ఉండకూడదన్నారు. చంద్రబాబు తో కలిసి హాజరవుతున్న సభలకు జనం నుంచి మాంచి రెస్పాన్స్ వస్తోందని గుర్తు చేశారు. ఈ సమయంలో నేతలు కాస్త ఆలోచించాలన్నారు. గడిచిన ఐదేళ్లుగా ఎన్నిబాధలు పడ్డారో తనకు తెలుసన్నారు పవన్. ఎన్నికల్లో గెలిచిన తర్వాత అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ బాధ్యతను తాను తీసుకుంటానని చెప్పడంతో నేతలు కాస్త మెత్తబడ్డారు. శ్రీకాళహస్తి టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డితోపాటు జనసేన నేత వినుతను సైతం పవన్ కలిసి మాట్లాడారు. కూటమి అభ్యర్థులు కొన్ని చోట్ల ఈగోకు పోయి ఇతర పార్టీల నేతల్ని కలుపుకుని వెళ్లడం లేదు. ఇలాంటి వారిని కూడా కూటమి నేతలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కూటమిలోని నేతలతో ఇతర సమస్యలు ఏమైనా ఉన్నా ఎన్నికల వరకూ పక్కన పెట్టాల్సిందేనని పవన్ కల్యాణ్ చెబుతున్నారు. తిరుపతి విషయంలో పవన్ కల్యాణ్ బుజ్జగింపులు పూర్తి స్థాయిలో ఫలించినట్లేనని.. ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం జనసేన , టీడీపీ, బీజేపీ నేతలంతా ప్రయత్నించడం ఖాయమని గట్టి నమ్మకంతో ఉన్నారు.

మద్యం అమ్మకాలపై ఆంక్షలు

విజయవాడ : ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల హడావుడి నడుస్తుంది. అధికార, ప్రతిపక్ష నేతలు హోరా హూరీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఇక అధికార పార్టీ వైఎస్సాఆర్‌సీపీ ఒంటరిగానే పోరుకి సిద్దమైంది. అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చేసిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ 'మేమంతా సిద్ధం' అంటూ బస్సు యాత్ర మొదలు పెట్టారు సీఎం జగన్. ఈ యాత్రకు ప్రజల నుంచి విపరీతమైన స్పందన వస్తుంది. ప్రస్తుతం ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. మందుబాబులకు బిగ్ షాక్ ఇచ్చింది ఎలక్షన్ కమిషన్. వివరాల్లోకి వెళితే.. ఏపీలో ఎన్నికల నేపథ్యంలో పార్టీ ప్రచారాలు పీక్ స్టేజ్ కి వచ్చాయి. ఎన్నికల సందర్భంగా కొంతమంది నేతలు ఓటర్లను ప్రలోభ పెట్టే పనిలో ఉన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో మద్యం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ప్రబుత్వ రిటైల్ దుకాణాల్లో మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించింది ఎలక్షన్ కమిషన్. ఈసీ నిబంధనలు ప్రకారం గత ఏడాది 2023 ఏప్రిల్ నాటికి ఏ షాపు ఎంత వరకు అమ్మకాలు జరిగాయో అంత మేరకే అమ్మకాలు జరపాల్సి ఉంటుందని అదేశించింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఏప్రిల్ నాటికి నమోదైన మద్యం ఎంత మేరకు జరిగింతో దాన్ని బట్టి రిటైల్ దుకాణాల్లో అమ్మకాలు జరపాల్సి ఉంటుందని మద్యం పరిమాణాన్ని నిర్ణయిస్తున్నారు అధికారులు.ఆంధ్రప్రదేశ్ లో బేవరేజెస్ కార్పొరేషన్ డిపోల నుంచి వస్తున్న మద్యం సప్లయ్ పై ఎక్సైజ్ అధికారులు ఫోకస్ పెట్టారు. ఎన్నికల సమయం కావడంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు రాజకీయ పార్టీ నేతలు మద్యాన్ని దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.వేసవి కాలం కావడంతో బీర్లకు ఎక్కువగా డిమాండ్ ఉంటుంది.. దీంతో మద్యం రిటైల్ షాపులు ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతుంటారు. దీనిపై కొరఢా ఝులిపించేందుకు ఈసీ సిద్దమైంది. ఈ క్రమంలోనే ఎక్సైజ్ అధికారులు మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించడంతో పాటు నిల్వల ఎత్తివేతపై ఆంక్షలు విధించారు. దీంతో రాత్రి ఉన్న మద్యం షాపు ఉదయం మూతపడి ఉండటంతో మందుబాబులు తలలు పట్టుకుంటున్నారు.

వైఎస్ ఫ్యామిలీలో మహిళల వార్...

కడప : ఏపీ ఎన్నికల్లో వైయస్ కుటుంబం హాట్ టాపిక్. సీఎం జగన్ కుటుంబంలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. పీసీసీ పగ్గాలు అందుకున్న షర్మిల సోదరుడు జగన్ ను టార్గెట్ చేశారు. ఆయన పాలన వైఫల్యాలను ఎండగడుతున్నారు. బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అవినాష్ రెడ్డిని జగనే కాపాడుతున్నారని ఆరోపిస్తున్నారు. వివేకాను చంపించిన అవినాష్ కు మద్దతిస్తారా? న్యాయం కోసం పోరాడుతున్న తన వైపు నిలబడతారా? అంటూ షర్మిల ప్రశ్నించేసరికి వైసిపి నేతల్లో వైబ్రేషన్స్ ప్రారంభమవుతున్నాయి. ఇది కచ్చితంగా తమకు నష్టం కలిగిస్తుందని ఆందోళన పడుతున్నాయి.దీంతో జగన్ తన ఆడపడుచులను నియంత్రించేందుకు.. తన కుటుంబంలోనే మహిళలను ప్రయోగిస్తున్నారు. దీంతో కుటుంబంలో చిచ్చు మరింత పెరుగుతోంది.ఆ మధ్యన వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ జీవితాన్ని ఇతివృత్తంగా చేసుకునే యాత్ర అనే సినిమా తీసిన సంగతి తెలిసిందే. అందులో రాజశేఖర్ రెడ్డి చెప్పే డైలాగ్ ఒకటి ఉంటుంది. మన ఇంటికి సాయం కోసం వచ్చే ఆడపిల్లతో రాజకీయం ఏంటి? అనే డైలాగు బహుళ ప్రాచుర్యం పొందింది. అయితే అదే వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల ఎన్నికల ప్రచారంలో కొంగుచాచి న్యాయం చేయండి అని ఓటర్లను అడుగుతుండడం ఆలోచింపచేస్తోంది. ఈ నేపథ్యంలోనే జగన్, షర్మిలల మేనత్త విమలారెడ్డి మీడియా ముందుకు వచ్చారు. షర్మిల, సునీతలను తీవ్రంగా విమర్శించారు. అవినాష్ రెడ్డి అమాయకుడని వెనుకేసుకొచ్చారు. ఆయనపై నిందలు వేయవద్దని.. వైయస్ కుటుంబ పరువును బజారుకు ఈడ్చొద్దని సలహా ఇచ్చారు.అయితే విమలా రెడ్డి సడన్ ఎంట్రీ వెనుక జగన్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కడప జిల్లాలో షర్మిల, సునీత ప్రచారానికి ప్రజాస్పందన పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో విజయమ్మను ప్రయోగించాలని జగన్ చూశారు. కానీ ఆమె ముందుగానే పరిస్థితిని గమనించి అమెరికా వెళ్ళిపోయారు. అందుకే తన మేనత్త విమలారెడ్డిని రంగంలోకి దించారు. ఇప్పటికే ఈమె క్రిస్టియన్ వర్గాన్ని వైసీపీలో కొనసాగించేందుకు ఆపరేషన్ ప్రారంభించారు. బ్రదర్ అనిల్ కుమార్ ద్వారా జరిగే నష్టాన్ని ముందే ఊహించిన జగన్.. విమలారెడ్డిని తెరపైకి తెచ్చారు. అందుకే ఇప్పుడు విమలారెడ్డి షర్మిలపై మాట్లాడుతున్నారు. అయితే షర్మిల ఎక్కడ వెనక్కి తగ్గలేదు. విమలా రెడ్డి తనయుడికి జగన్ కొన్ని కాంట్రాక్టులు ఇచ్చి ఆర్థికంగా బలపడేలా చేశాడని.. అందుకే తన మేనత్త జగన్ కు అనుకూలంగా మాట్లాడుతోందని ఆరోపించారు. వయసు మీద పడడం వల్ల, ఎండల వల్ల వివేక తనకు చేసిందంతా మరిచిపోయి తన మేనత్త ఇప్పుడు మరోలా మాట్లాడుతుందని షర్మిల ఎద్దేవా చేశారు. మొత్తానికైతే అయితే వైఎస్ కుటుంబంలో మహిళల మధ్య చూస్తున్న రచ్చ.. సగటు వైఎస్ అభిమానిని కలచివేస్తోంది.

శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సరూర్నగర్ డివిజన్ తుక్కుగూడ మున్సిపాలిటీలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాల్లో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులు అందుకున్నారు అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరామచంద్ర ప్రభువు భక్తులు, సబితా ఇంద్రారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన బూర నర్సయ్య గౌడ్

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి

బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మించిన తర్వాత మొదటి శ్రీరామనవమి సందర్భంగా దేశం మొత్తం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నారని, ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి పడాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు పడాల చంద్రం, డొంకెన రాజు గౌడ్, గుండబోయిన మల్లేష్, ఆకుల సైదులు, ఆకుల రమేష్, ఎలగల భాను, ఆకుల భాస్కర్, చాన్పాషా, మేకల పాండు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

వైభవంగా సీతారాముల కళ్యాణం

- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి దంపతులు

వలిగొండ ఏప్రిల్ 18 ప్రజాకలం: మండల కేంద్రంలో శ్రీ రామాలయంలో,మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుదవారం శ్రీ రామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతా సమేత శ్రీ రామ చంద్రమూర్తి తిరు కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తుల కనువిందుగా వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.వేసవి కాలం సందర్భంగా భక్తులకు చలువ పందిళ్లు వేసి,మంచినీటి సౌకర్యం కల్పించారు.వలిగొండలో శ్రీ రామాలయంలో నిర్వహించిన ఈ కళ్యాణంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.అలాగే వర్కట్ పల్లి,సంగెం గ్రామల్లో శ్రీ రామ నవమి సందర్భంగా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్,వైస్ ఎంపిపి భాతరాజు ఉమా బాల నరసింహ,పాశం సతిరెడ్డి,కుంభం విద్యా సాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి,శ్రీ రాం రెడ్డి,ఉత్సవ కమిటీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి,ముసలయ్య,వర్కట్ పల్లి మాజీ సర్పంచి మీసాల శేఖర్ సత్యనారాయణ,దానయ్య, యాదిరెడ్డి,బాలరాజు,సంగెం మాజీ సర్పంచి కిసరి రాంరెడ్డి,కాసుల కృష్ణ, వరికుప్పల మల్లేష్,సంజీవరెడ్డి,జక్కుల వెంకటేష్,మల్లారెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ రామాంజనేయ స్వామి ఆలయంతో పాటు, వాసాలమర్రి, మాదాపురం, దత్తాయపల్లి, కొండాపురం గ్రామాల్లో మంగళవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ సీతారాముల వారిని పంచామృతాలతో అభిషేకం, పట్టు వస్త్రాలంకరణ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కళ్యాణ మండపానికి ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచరణాలతో వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పురోహితుడు వెన్న కూచి రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణంలో పడాల శ్రీనివాస్, పెండెం శ్రీనివాస్, బో రెడ్డి రామ్ రెడ్డి ,పడాల శ్రీకాంత్, పడాల లక్ష్మి కాంత్ ,పెండెం ప్రవీణ్, బో రెడ్డి శ్రీనివాస రెడ్డి, ఆదిమూలం సురేష్, సోమోల గణేష్, ఆకుల కృష్ణ దంపతులతో కూర్చున్నారు .ఈ కార్యక్రమంలో పడాల చంద్రం, కందుకూరి చలమయ్య, కళాసికమ్ అమరేందర్, పెండెం బాల నర్సయ్య, ఆకుల దేవయ్య, డాక్టర్ చెన్న కిష్టయ్య ,దుగ్యాల రవికుమార్, కొక్కొండ లింగయ్య, ఆదిమూలం అంజయ్య, బో రెడ్డి హనుమంత రెడ్డి, ఎలగల రాజయ్య, పాముల మల్లేశం, డొంకెని రాజు గౌడ్,,ఆకుల రమేష్, ఆకుల సైదులు, కందుకూరి అమర్నాథ్ , మడిగే వెంకటస్వామి, కళాసికం జగదీష్, ఆకుల వెంకటేష్, ఇమ్మడి సంతోష్, ఇమ్మడి శివకాంత్, కళ్యాణం కృష్ణ,,బొడ్డు కృష్ణ ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థి చిన్న లచ్చి ప్రశాంత్ కుటుంబానికి 15 లక్షల ఎక్స్గ్రేషన్ ప్రకటించాలి- ఏఐఎస్ఎఫ్

అడ్డగూడూర్ /ప్రజాకలం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 14వ తేదీన జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలో బీబీనగర్ మండలం జిబ్లాక్ పెళ్లి గ్రామానికి చెందిన చిన్నచి ప్రశాంత్ అనే విద్యార్థి మృతి చెందిన సంఘటన బాధాకరం మృతుని కుటుంబానికి ప్రభుత్వం 15 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ అన్నారు.ఈరోజు అడ్డ గూడూరు మండల కేంద్రము లో ప్రభుత్వ నికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా లో గురుకుల పాఠశాలల్లో ,సంక్షేమ హాస్టల్లల్లో, ఫుడ్ పాయిజన్,జరుగుతున్న నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈరోజు ఒక విద్యార్థి ప్రాణం పోయింది అని రీజనల్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న రజిని గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొందని ఆర్సిఓ పర్యవేక్షణ లోపంతో గురుకుల పాఠశాలల్లో నిరంతర ప్రక్రియగా ఫుడ్ పాయిజన్ జరుగుతుందని ఘటన కారణమైన ఆర్ సి ఓ నువ్వు వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాం . ఈ కార్యక్రమంలో స్పేరో స్టూడెంట్ యూనియన్ మండల నాయకులు చెరుకు శివరాజ్ ,జిల్లా రాకేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ మహారాజ్, చిప్పలవల్లి ధనుష్, సూరారం సోహిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

ఉమ్మడి శామీర్ పేట మండలంలో కన్నుల పండుగ గా శ్రీ సీతా రాముల కళ్యాణం

- ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్న భక్తులు

శామీర్ పేట, ఏప్రిల్ 17 (ప్రజా కలం) : అంగరంగ వైభవంగా, శ్రీ సీతారాముల కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండుగగా జరిగింది. బుధవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలో ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. శామీర్ పేట మండలం, తూముకుంట మున్సిపాలిటీ, మూడు చింతలపల్లి మండలంలో ఊరూరా శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ జరుపుకున్నారు. శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో భక్తుల కోలాహలంతో శ్రీ సీతారాముల కళ్యాణం చేశారు. అలియాబాద్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం కన్నుల పండుగ జరిపారు. అలియాబాద్ చౌరస్తా సమీపంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించగా, లాల్ గడి మలక్ పేట గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య జరిపారు. బొమ్మరాజ్ పేట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణం జరుపగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కళ్యాణంలో పాల్గొన్నారు. తూముకుంటలో ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్సవమూర్తులను కాసుల ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కోలాటం ఆడుతూ ఊరేగించి కళ్యాణం నిర్వహించారు. పోతాయిపల్లి పరిధిలోని శ్రీ రామభద్ర క్షేత్రంలో స్వామివారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. దేవర్ యాంజాల్ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ పన్నాల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు. మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ జరుపుకున్నాడు. మండల కేంద్రం మూడు చింతలపల్లి లోని శ్రీ హరిహర దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. లక్ష్మాపూర్ లోని శ్రీపాద క్షేత్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం భక్తుల, దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదానాలను నిర్వహించగా భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

ఆల్విన్ కాలని డివిజన్లో కార్పొరేటర్ తో కలిసి చలివేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేర్లింగంపల్లి ప్రజా కలం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయ నగర్ కాలనీ లో అన్న పూర్ణ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు, నీళ్లకు

ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, చలివేంద్రం ను ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని మరియు బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని, ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని, అన్ని దానల కన్నా నీటి దానం చాలాహా గొప్పదని ఎమ్మెల్యే గాంధీ పేర్కొనడం జరిగినది .వేసవి కాలంలో ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని,హా ఈసందర్భంగా చలిహా వేంద్రం ఏర్పాటు చేసిన అన్న పూర్ణ సేవా ట్రస్ట్ నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఎమ్మెల్యే గాంధీ అభినదించడం జరిగినది .అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలి వేంద్రలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొన్న బుక్కప్రశాంతి పాండురంగరెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కేంద్రం

పులిమామిడి గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్ పంతులు, బుక్క ప్రశాంతి పాండురంగరెడ్డి, మంగలి మల్లయ్య, భానూరు నరేందర్ రెడ్డి, దామోదర్ గౌడ్, బుక్కా వెంకట్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, మహేందర్రెడ్డి, పాపగల సుధాకర్, పాపగల యాదయ్య, సాలయ్య, పాపగాల రాములు, జంబుల నరేందర్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగ శ్రీ సీతారాముల కళ్యాణం

వలిగొండ ఏప్రిల్ 18 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో వేద పండితుల నడుమ

మంగళ వాయిద్యాలతో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణానికి ఇందుర్ విద్యాసంస్థల చైర్మెన్ రేపాక ప్రదీప్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రేపాక అరుంధతి,రేపాక సందీప్ రెడ్డి,దేశబోయిన నర్సింహ,పంతంగి కిష్టయ్య,రాజు,అశోక్,శ్రీనివాస్ రెడ్డి,జంగం శంకరయ్య,చెవ్వ భిక్షపతి,మర్క యాదయ్య, బద్దం రవిశంకర్,తదితరులు పాల్గొన్నారు

క్రీడలతో మానసిక ఉల్లాసం

తుర్కపల్లి(ప్రజాకలం)

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బహుమతులు అందజేశారు. జగదేవ్ పూర్ మండలం గొల్లగూడెం గ్రామానికి జూపల్లి సంపత్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు 25వేల రూపాయలు, ద్వితీయ బహుమతి గంధమల్ల గ్రామానికి బొత్త వెంకటేష్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు 15 వేల రూపాయలు అందజేశారు. విజేతలకు బీర్ల ఐలయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు, సీనియర్ నాయకులు ఎలుగల వెంకటేశ్వర్లు, సాపకిష్టయ్య జూపల్లి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, జూపల్లి తిరుపతి ,ఆలేటి శ్రీశైలం, బొత్త దయానంద్, మారిశెట్టి మహేందర్, కోళ్ల మహేష్, బొత్త మహేష్, తదితరులు పాల్గొన్నారు

శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ అల్కాపురి సాయిబాబా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అల్కాపురి పార్కులో శ్రీరామనవమి వేడుకలలో ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ గట్ల రవీంద్ర ,కృష్ణారెడ్డి, కళ్యాణ యాదవ్, సైదులు, హంస భాస్కర్, సంతోష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ కమలనగర్ లో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్

అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు, అనంతరం కమల నగర్ కాలనీవాసులు ఆలం రమేష్ మరియు ఆలగోని కుమార్ చల్ల నరసింహారెడ్డి గారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చల్లా కవిత బాల్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, విజయ్ రెడ్డి, ఎరుకుల మురళి గౌడ్,సుభాష్ రెడ్డి, అశోక్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొన్న దేవాలయ కమిటీ అధ్యక్షులు గుండెమోని అంజయ్య

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

శ్రీరామనవమి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో అమీర్పేట్ గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో గుండెమోని

అంజయ్య ముదిరాజ్ (సీతా రామాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులు), ఎంపీటీసీ కుమారి రాయప్ప, మాజీ సర్పంచ్ బస్వ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ పోతుల నర్సింహా పటేల్, మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం బాలాజీ భారతీ బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ శ్రీరామనవమి సందర్భంగా రామాలయం, బంగారు మైసమ్మ దేవాలయం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఆర్ ఏన్ రెడ్డి కాలనీ , తిరుమల హిల్స్ జైల్ కాలనీ మీర్పేట్ బురుజు వద్ద హనుమాన్ దేవాలయంలో, బడంగ్పేట్ అల్మాస్గూడ రామాలయం లో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహేశ్వరం నియోజకవర్గం ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ రాములవారిని కోరారు.



అమ్మపల్లి దేవాలయంలో కళ్యాణం కమనీయం..

- సీతా రామచంద్ర స్వామి ఆలయంలో కల్యాణోత్సవం
- పట్టువస్త్రా లు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్
- కళ్యాణం లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- బిజెపి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి

శంషాబాద్, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

శ్రీరామ నవమి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం నర్కోడ అమ్మ పల్లి లో సీతారామ కల్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. అమ్మపల్లి దేవాలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి సీతారామ కళ్యాణోత్సవానికి పట్టువస్త్రా లు, ముత్యాల తలంబ్రాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ సమర్పించారు. కల్యాణాన్ని తిలకించేందుకు శంషాబాద్ పరిసరాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తిరుకల్యాణ బ్రహ్మో త్సవాల సందర్భంగా బుధ వారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తు లను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య దేవాలయం లోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు.

సింహాసనంపై సీతారామ చంద్ర స్వాములను ఆసీను లను చేశారు.తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపతర్థ్యం 'శ్రేయం ఉద్వాఃహిష్మే' అన్న సంక ల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు.

మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పాదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,శంషాబాద్ మండల జడ్పీటీసీ నీరటి తన్వి రాజ్ ముదిరాజ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బి సతీష్ ఎంపీటీసీ గౌతమి అశోక్, పాక్స్ డైరెక్టర్ శివాజీ , స్థానిక నాయకులు ఎన్ శేఖర్ ముదిరాజ్,గుండాల విశ్వనాథం,నందనవెల్లి శ్రీనివాస్, ఎన్ జంగయ్య,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ ,బుక్క వేణుగోపాల్, రాజేందర్ కంటెస్టింగ్ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్ ,నాన్న వాళ్ళ కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్, కిషోర్ మోర్చా అధ్యక్షుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాతుకు శీను, బిజెపి సీనియర్ నాయకులు ఎస్ ఎస్ రవి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సీతా రామచంద్ర స్వామి కల్యాణోత్సవం లో పాల్గొన్న ఎంపీటీసీ గౌతమి అశోక్

శంషాబాద్, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం నర్కుడ గ్రామం అమ్మపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయం లో శ్రీ సీతా రామచంద్ర స్వామి కల్యాణోత్సవంలో శంషాబాద్ ఎంపీటీసీ గౌతమి అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి గౌతమి అశోక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందరికీ అంతా మంచి జరగాలని సీతారాములను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల జడ్పీటీసీ నీరటి తన్వి రాజ్ ముదిరాజ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బి సతీష్, ఎంపీటీసీ గౌతమి అశోక్, పాక్స్ డైరెక్టర్ శివాజీ , స్థానిక నాయకులు ఎన్ శేఖర్ ముదిరాజ్,గుండాల విశ్వనాథం,సందనవెల్లి శ్రీనివాస్, ఎన్ జంగయ్య పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీలో భారీగా పట్టు పడ్డ నగదు

రంజిత్ గౌడ్ అనే వ్యక్తి నుండి 5,35,000 నగదు స్వాధీనం చేసున్న శంషాబాద్ పోలీసులు

శంషాబాద్ , ఏప్రిల్ 17, (ప్రజా కలం)

లోక్ సభ ఎన్నికల సందర్భంగా, శంషాబాద్ మండలం పాలమాకుల చెక్ పోస్ట్ దగ్గర శంషాబాద్ పోలీసులు తనిఖీ చేస్తుండగా భారీగా నగదు పట్టుబడినట్లు శంషాబాద్ పోలీసులు భాస్కర్ రావు, యస్.ఐ, రాజేశ్వర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న వాహనాలు తనిఖీ చేస్తుండగా, హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న ఒక నిస్సన్ మైక్రో కారు టీఎస్ 06ఎఫ్ ఎఫ్ 7128, ను ఆపి తనిఖీ చేయగా అందులోని ఈసమ్ రంజిత్ గౌడ్ అనే వ్యక్తి దేగ్గర రూ. 5,35,000/- నగదు ఉండగా, నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు, రసీదులు లేకపోవడంతో డబ్బుల సంచులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ పోలీసులు తెలిపారు.

బ్యాంక్ లో నగదు మాయం చేసిన క్యాషియర్

- ఎస్బిఐ వలిగొండ బ్రాంచ్ లో 15,50,000 మాయం
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

వలిగొండ ఏప్రిల్ 18 ప్రజాకలం:

15 లక్షల 50 వేల రూపాయలను బ్యాంక్ క్యాషియర్ గా పనిచేస్తున్న వ్యక్తే మాయం చేసిన ఘటన మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వలిగొండ బ్రాంచ్ లో ఆలస్యంగా వెలుగు చూసింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ వలిగొండ బ్రాంచ్ క్యాషియర్ గా పనిచేస్తున్న కాలేరు అనిల్ కుమార్ రెండు రోజులుగా విధులకు హాజరు కాకపోవడంతో బ్యాంక్ అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అనిల్ కుమార్ బ్యాంక్ కి రాకపోవ డంతో అనుమానంతో బ్యాంక్ మేనేజర్ మౌనిక అతనికి ఫోన్ చేస్తే అనిల్ కుమార్ నంబర్ స్విచ్ ఆఫ్ అని వస్తుండడంతో అనుమానం వచ్చిన బ్యాంక్ మేనేజన్ బ్యాంక్ సిబ్బందితో కలిసి క్యాష్ కౌంటర్లోని క్యాష్ ని లెక్కించగా 15 లక్షల 50 వేల రూపాయల క్యాష్ లెక్కకు రాలేదని, ప్రాథమికంగా బ్యాంక్ సిబ్బంది విచారణలో 15 లక్షల 50 వేల రూపాయలు చోరికి గురైనట్లుగా తేలిందని,బ్యాంక్ క్యాష్ తో ఉ డాయించిన క్యాషియర్ కాలేరు అనిల్ కుమార్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని 15 లక్షల 50 రూపాయలను రికవరీ చేయాలని బ్యాంక్ మేనేజర్ మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి మహేందర్ లాల్ తెలిపారు.

గుమ్మడవెల్లి గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం

మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

మహేశ్వరం, ఏప్రిల్ 17, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం ప్రదీప్ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అర్చకులు మాట్లాడుతూ ఈ జగమంత కూడా రామమయం దేశమంతా రామాయమని అన్నారు. అయోధ్య రామ మందిరం నిర్మాణ సూర్య తిలకంలో ఇవ్వాలా దేశమంతా ఒక పండగ వాతావరణం నెలకొంది శ్రీరామనవమి ఉంగరంగా వైభవంగా ప్రతి గ్రామంలో వాడవాడ శ్రీరామ నామ స్మరణంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు బి రామ్ రెడ్డి, వెలుగూరి శ్రీనివాస్, కాసుల భద్రయ్య, పల్స మల్లయ్య, దిరేందర్ రెడ్డి, కే రాజు, ఈ మహేందర్, శివకుమార్, గౌని మల్లేష్, గౌర ప్రభాకర్, ఏకుల మల్లేష్, మహేందర్, తాళ్ల విష్ణు, శ్రీనివాస్ గౌడ్, గొరిగి మల్లేష్, ఎస్సై రామ్ రెడ్డి, తోంట కుమార్, పల్స కృష్ణయ్య, ఎన్ శ్రీశైలం, కామాటి యాదయ్య, గౌర వెంకటేష్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం .

కళ్యాణంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి .

భూదాన్ పోచంపల్లి : (ప్రజా కలం)

పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు . వేద పండితులచే మంగళ వాయిద్యాలతో ఎంతోమ హోత్సవంగా జరిగింది .ఈ కళ్యాణం లో పాల్గొన్న భక్తులు జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి ,మాజీ సర్పంచ్ మంజుల మహిపాల్ రెడ్డి, మేకల దేవేందర్ రెడ్డి ,ఆలయ చైర్మన్ మేకల రామకృష్ణారెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి ,ధోతి గూడెం మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com